# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12ఆదివారం16 ఫిబ్రవరి2025

Digital Edition









## రాజాసింగ్ కోసం పార్టీ రూల్స్ మారవు

ప్రజా గొంతుక డెస్క్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అసంతృప్తి వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందించారు. ఈ క్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ..'వ్యక్తి కోసం పార్టీ రూల్స్ మారవు. పార్టీ అంతర్గతవిషయాల్లో కులాలు చూడరు. ఒక్క వ్యక్తిని ఉద్దేశించి పార్టీ నిర్ణయాలు మార్చుకోదు. ఏదైనా సమస్య ఉంటే పార్టీ దృష్టికి తీసుకెళ్లాలి. ఇలా బహిరంగంగా మాట్లాడటం కరెక్ట్ కాదు. రాజా సింగ్ మా పార్టీ ఎమ్మెల్యే ఆయనతో రోజు మాట్లాడతాను' అని అన్నారు.



## రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ..

ప్రజా గొంతుక డెస్క్ ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఏఐసీసీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తో భేటీ అయ్యారు.టెన్ జన్ పథ్ లోని సోనియా గాంధీ నివాసంలో దాదాపు 45 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, పాలనాపరమైన అంశాలను రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి వివరించారు. ముఖ్యంగా కులగణన, ఎస్సీ వర్గీకరణ తీర్మానాలకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన నేపథ్యంలో వీటికి సంబంధించి త్వరలోనే రెండు బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఈ సభలకు రాహుల్ గాంధీని ఆహ్వానించినట్లు తెలుస్తోంది.

## బిల్డర్స్‌కు హైదరాబాద్ స్వర్గధామం

ప్రజా గొంతుక డెస్క్ బిల్డర్స్‌కుహైదరాబాద్ స్వర్గధామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ నోవాటెల్‌లో జరిగిన బిల్డర్స్ గ్రీన్ తెలంగాణ సమ్మిట్ సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారురాష్ట్రంలో బిల్డర్స్‌కు సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. హైదరాబాదును గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు.




## ఇండియా కూటమి కొనసాగాలి..



ప్రజా గొంతుక డెస్క్ వరుసగా మూడు పర్యాయాలు కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకుని, దాదాపు 11 ఏళ్లుగా దేశాన్ని అప్రతిహతంగా పాలిస్తున్న ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి దేశంలోని పార్టీలన్నీ ఒక్క తాటిపైకి వచ్చాయి.ఇండియా కూటమిలోని వివిధ పార్టీల మధ్య లుకలుకలు ఉన్నా ఎన్డీఏను నిలువరించడానికి కలిసి కట్టుగా పనిచేశాయి. అయితే లోక్‌సభ ఎన్నికల్లో అనుకున్న ఫలితం రాకపోవడంతో ఆ తర్వాత కూటమిలోని పార్టీలన్నీ ఎవరికి వారే అన్నట్టుగా వ్యవహరిస్తున్నాయి. చాలా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా బరిలో దిగి బీజేపీ లాభపడేలా వ్యవహరిస్తున్నాయి. దాంతో ఇండియా కూటిమి ఉంటుందా.. చెల్లాచెదురు అవుతుందా..? అనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఇండియాటుడే-సీ ఓటర్ సంయుక్తంగా 'మూడ్ ఆఫ్ ది నేషన్" సర్వేను నిర్వహించాయి.

## బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర

ప్రజా గొంతుక డెస్క్ కేసీఆర్‌పై కక్షతో రైతులను బాధపెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం ఆమె మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ..బీసి రిజర్వేషన్ల సర్వే పూర్తి చేసి ఫిగర్స్ స్పష్టం చేయాలని.. బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర జరుగుతోందన్నారు. 46 శాతం ఉన్న బీసీలకు అదే స్థాయిలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు ఇవ్వాలన్న కవిత.. బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లులు పెట్టాలని డిమాండ్ చేశారు.మూడు బిల్లులు పెట్టకపోతే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేనట్టే. మీకు నిజాయితీ ఉంటే సిన్సియర్‌గా రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే మూడు బిల్లులు పెట్టండి. రేవంత్ రెడ్డి తనకు అవసరమైనప్పుడు బీజేపీ నేతలతో మాట్లాడిస్తుంటారు. ఖమ్మంకి ముగ్గురు మంత్రులు ఉన్నారు. నిజామాబాద్‌లో మంత్రే లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టాం. కేసీఆర్‌పై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని కవిత వ్యాఖ్యానించారు.



## రైతులను అప్పులపాలు చేస్తోంది కాంగ్రెస్ కాదా?'

ప్రజా గొంతుక డెస్క్ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా ఇబ్బంది పెడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పటి నుంచి ప్రజలకు కష్టాలు తీవ్రతరమయ్యాయన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీలు కోటలు దాటాయని, వాటి అమలు విషయానికి వచ్చేసరికి పథకాల్లో కోతలు పెరిగాయని విమర్శించారు. హామీల అమలుపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తోందని అన్నారు. రైతుల రుణమాఫీవందశాతం పూర్తయిందని చెప్తున్న కాంగ్రెస్.. పలు ప్రాంతాల్లో లోన్ కట్టలేదని రైతుల ఇళ్ల గేట్లను, పంపు స్టార్టర్లను ఎత్తుకెళ్తుంటే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన కేటీఆర్ ఎక్స్(ట్విట్టర్) వేదికగా కీలక పోస్ట్ పెట్టారు.




## ముగింపు దశకు కుంభమేళా..

ప్రజా గొంతుక డెస్క్ పదకొండు రోజుల్లో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముగియనుండగా.. భక్తుల తాకిడిలో మాత్రం ఏ మార్పు లేదు. ఇందులో పాల్గొనేందుకు వస్తున్న వారితో రోడ్లు కిక్కిరిసిపోతున్నాయి. రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేశారు.గతంలో కుంభమేళాను 75 రోజులు నిర్వహించిన సందర్భాలున్నాయి. కానీ ఇప్పుడు ఆ గడువు తక్కువగా ఉంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరు మహాకుంభమేళాకు వెళ్లాలని అనుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ గడువు పెంచాలి" అని యాదవ్ సూచించారు. ప్రతి 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలు కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, అంచనాలకు మించి భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు వస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వస్తుండటం గమనార్హం. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది.





# ఆర్థిక సహాయం చేసిన నాయకులు కొండేరు రాము

పినపాక ప్రజా గొంతుక రిపోర్టర్ నక్కల శ్రీనివాస్ రావు

మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన విద్యుత్ ప్రమాదంలో పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైన విషయం తెలిసిందే. నిరుపేద కుటుంబం అగ్నిప్రమాదంలో రోడ్డున పడటంతో ఆయన మానవతా దృక్పథంతో 2000 రూపాయల నగదు తో పాటు ఆ కుటుంబానికి సోలాపూర్ దుప్పట్లు అందజేసి మానవత్వం చాటుకున్నారు కష్ట కాలంలో ఆ కుటుంబానికి సాయం చేసిన కొండేరు రాము గారిని పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో %దీ=ూ% కార్యకర్తలు వీరముష్టి పురుషోత్తం,రేగల్ల సాంబయ్య, సంతపురి భిక్షం,గుడికందుల వెంకటేశ్వర్లు,వెంకటనారాయణ,దుర్గారావు,సంతోష్,కొప్పుల వెంకటేశ్వర్లు ,పూస చిన్న నరసింహారావు పాల్గొన్నారు

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

మద్రిపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కీ"శే"ఓలిగె నగేష్ కుటుంబాన్ని మరియు వారి సోదరులు ఓలిగె రవి ,కిషన్ ను పరామర్శించి 50%ఖ+% ల బియ్యం అందించిన డ్యాగం శివాజీ మరియు ఈ కార్యక్రమంలో గ్రామ ఆరె కుల సంగం అధ్యక్షులు ఇటుకాల నర్సింగరావు ,డ్యాగం మల్లయ్య,కుడుతాల రాజేశ్వర్ రావు,గడ్డే నర్సింగరావు,డ్యాగం నర్సింగరావు,బూర్గుల దేవరాజు,అంబీరు రాజు,చవ్వాని రాజు,అంబీరు రమేష్,మాజీ వార్డు మెంబర్ అల్లాపురం ప్రదీప్,చవ్వాని సుమన్,ఓలిగె నవీన్,శివాజీ గార్లు పాల్గొన్నారు.



# మల్లుపల్లి లో ఆర్థిక సాయం అందజేసిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఫిబ్రవరి 15:

మెదక్ జిల్లా.శివంపేట మండలం,మల్లుపల్లి తాండా గ్రామపంచయతీ కి చెందిన కేతావత్ దేవి కి హాస్పిటల్ లో సర్జరీ అయ్యేటప్పుడు కోమా లోకి వెళ్ళిన విషయం తెలుసుకొని తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గ్యాదరి శ్రీనివాస్,తాజా మాజీ ఉప సర్పంచ్ దేవునూరి స్వామి,ప్రశాంత్,మహేష్,శంకర్,సిద్దిరాములు, హరిచంద్, హాట్య,తేజవత్ శంకర్,కేతవత్ శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# బీసీలకు విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లో 42% రిజర్వేషన్ తగ్గకుండా చట్టభద్రత కల్పించాలి

మంచిర్యాల జిల్లా బీసీ జేఏసీ నాయకుల నిరసన
ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



శనివారం బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో ఐబి చౌరస్తాలో సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసినారు అనంతరం బీసీ సంఘాల జిల్లా జేఏసీ అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణను రి సర్వే ను వెంటనే చేపట్టాలి.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో మరియు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో 42% బీసీ ప్రజలకు రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధత కల్పించాలి.. అని ఈ రాష్ట్రంలో బీసీ కుల జనగణలో జరిగిన లోపాలను ఎత్తి చూపెడుతూ కాలయాపన చేస్తుందని కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలకు ముందు బీసీ ప్రజలకు ఇచ్చిన హామీ రాష్ట్రంలో కుల జన గణనను చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ చేసిన కుల జనగణనను బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా స్వాగతిస్తుంది. కానీ ఈ సర్వేలో అనేక రకమైన లోపాలు ఉండడం బీసీ ప్రజానీకానికి చాలా బాధాకరమైన విషయం, బీసీల జనాభాను తక్కువ చూపెట్టడం అంటేనే బీసీ ప్రజలను మోసం చేయడము అని రాష్ట్రంలో ఉన్న ఎలక్షన్ కమిషన్ రిపోర్ట్ ప్రకారం రాష్ట్రంలో ఉన్న ఆధార్ కార్డులో ఉన్న బీసీ ప్రజల రిపోర్ట్ ప్రకారం ఏమాత్రం ఈ సర్వే రిపోర్ట్ సరితూగడం లేదు. అగ్రవర్ణాలు గత పది సంవత్సరాల క్రితం చేసిన సకలజనుల సర్వేల రిపోర్ట్ ప్రకారం 8 శాతం ఉంటే ఈ రిపోర్టులో 15%గా చూపెట్టడం అనేది బీసీ ప్రజలను మోసగించడమే అవుతుంది ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కాపాడుకోవడం కోసం అగ్రవర్ణాల ను ఎక్కువగా చూపెట్టడం జరిగిందని . రాష్ట్ర ప్రభుత్వం రి సర్వే పేరిట ఎవరైతే ఈ సర్వేలో పాల్గొనని ప్రజలను పాల్గొనడం పాల్గొనడం కోసం ఈనెల 16 నుండి 28 వరకు అవకాశం కలిపించడ%శీ% మళ్లీ అందులో 3.6% ప్రజలను లెక్కించడం అంటేనే బీసీ ప్రజలను మోసం చేయడం జరుగుతుంది ఎందుకంటే ఈ రాష్ట్రంలో అగ్రవర్ణాలను 8 శాతం ఉంటే 15% ఉండడం అనేది అగ్రవర్ణాలు తమకు తాము చట్టబద్ధత కల్పించుకోవడమే అవుతుంది. ఈ డబుల్ ఎస్ పేట 10% రిజర్వేషన్ కాపాడడం కోసమే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి మీనా వేషాలు లెక్కపెడుతుంది అసలు ఈ సర్వే రిపోర్ట్ లో ఎంబీసీ కులాలకు చెందిన ప్రజలను లెక్కించకపోవడం అంటేనే మొత్తం బీసీ ప్రజలను మోసం చేయడమే జరుగుతుంది. కావున ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వము ఈ రిపోర్ట్ పైన నిపుణుల కమిటీ వేసి రీ సర్వే చేయించి ప్రజలకి వాస్తవ విషయాలు తెలియజెప్పి చెప్పాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. టిఆర్ఎస్ బీజేపీ పార్టీల నాయకులు మాట్లాడే అర్హత లేదని అవసరమైతే రాహుల్ గాంధీ ఈ సర్వే లో జోక్యం చేసుకొని బీసీ ప్రజలకు న్యాయం చేయాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, తులా మధుసూదన్ రావు, బీసీజేఏసీ చెన్నూరు ఇన్చార్జి ఆవిడపు గణేష్, జిల్లా ప్రచార కార్యదర్శి దేగ నరేష్, జైపూర్ మండల గౌరవ అధ్యక్షులు ఇజ్జగిరి సమ్మయ్య, జైపూర్ మండల అధ్యక్షులు వేముల మల్లేష్, నస్పూర్ బీసీజేఏసీ నాయకులు గరిగ చేరాలు, దేవసాని నాగరాజు, బీసీ జేఏసీ జిల్లా నాయకులు విజయ్, కొయ్యడా వెంకటేశ్వర గౌడ్, బీసీ జేఏసీ యువజన నాయకులు ఎండి లతీఫ్, జంగంపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం సీతంపేట గ్రామంలో, అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధమైంది. పినపాక మండల తాసిల్దార్ అద్దంకి నరేష్ గారు. పూరిల్లు కాలిపోయిన బాధితులకు 5000 రూపాయలు నిత్యవసర వస్తువులకు అందజేశారు.

# అంజయ్యకు నివాళులర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి .

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన పగిళ్ల అంజయ్య మృతి చెందడంతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి భౌతిక గాయానికిపూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియపరచి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో పగిళ్ల లాలయ్య వేముల యాదయ్య రావుల కళ్యాణ్ షేక్ ఖాసిం పోలేపల్లి యాదయ్య నరసింహ రాములు తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేటలో ధర్మ బిక్షం జయంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 15 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండల కేంద్రంలో శనివారం స్వాతంత్ర సమరయోధుడు కామ్రేడ్ కీర్తిశేషులు ధర్మభిక్షం 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిజాయితీతో చిత్తశుద్ధితో ప్రజల కోసం పనిచేశారని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ ఎర్ర రమేష్.బాలగోని మల్లయ్య గంగాపురం వెంకటయ్య వీరమల్ల వెంకటయ్య శివరాత్రి సమ్మయ్య చెరుకు శివరాజ్ పల్లె మల్లేశం రచ్చ యాదగిరి కళ్యాణ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా పగిడిమర్రి రఘురాములు నియామకం

ప్రజా గొంతుక ఫిబ్రవరి 15 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ నియోజకవర్గం పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన పెద్ద రామాలయం ధర్మకర్త పగిడిమర్రి రఘు రాములు ని నియామకం చేసినట్లు ఒక ప్రకటనలో శు క్రవారం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా తెలంగాణ ప్రాంత పద్మశాలి అధ్యక్షులు పొట్టబత్తుల సత్యనారాయణ పగిడిమర్రి రఘురాములు ని కార్యదర్శి గా నియామక పత్రం అందజేసినారు. ఇట్టి కార్యక్రమం లో అఖిలభారత పద్మశాలి సంఘం కార్యదర్శి ఏలే యాదయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి యాదగిరి కార్యదర్శి సిరిపోతు శ్రీరాములు దేవరకొండ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉప్పల శ్రీనివాసులు శ్రీశైలం పద్మశాలి అన్నసత్రం కార్యదర్శి రావిరాల వీరయ్య శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ప్రధానకార్యదర్శి మస్న మణిదీప్ కోశాధికారి చేరిపల్లి యల్లయ్య జయలక్ష్మి చిలుకూరి భద్రయ్య దేవాలయం సూపర్ వైసర్ పున్న వెంకటేష్ నేత పద్మశాలి కులభాంధవులు తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధార్థ లో ఘనంగా స్వయం పరి పాలన దినోత్సవ వేడుకలు .

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 15 ఫిబ్రవరి 2025.

చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించిన జరిగింది. డీఈఓ గా సహస్ర ,ఎంఈఓగా త్రైత శ్రీ. పాఠశాల చైర్మన్ గా జస్వంత్. ప్రిన్సిపల్ గా తరుణ్ కుమార్. వైస్ ప్రిన్సిపల్ గా కరుణ శ్రీ. ఎంపీడీవో గా ప్రసన్న . ఎం పి ఓ భరత్. డాక్టర్లుగా తిరుమల, వినోద్ కుమార్. పీఈటీలుగా అమృత వర్షిని ,ప్రియాంక, హిమబిందులు వ్యవహరించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధాసక్తులు కనబరచాలని , కష్టపడి చదివిన విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండాలని మరియు ఈ రోజు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు .ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కర్ణాకర్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజాపక్షం రిపోర్టర్ ఎండి గౌస్ మృతి బాధాకరం

యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి 15 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని.రామన్నపేట ప్రజా పక్షం రిపోర్టర్ ఎండి గౌస్ శనివారం గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు.నరసింహ సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ బాలగోని మల్లయ్య భగవంతు శివరాత్రి సమ్మయ్య గంగాపురం వెంకటయ్య ఊట్కూరుశోభ రచ్చ యాదగిరి కళ్లెం యాదగిరి శివరాత్రి రమేష్ పల్లె మల్లేష్ లు. అన్నారు పార్థివ దేహం పై పూలమాలవేసి. ఘనంగా.నివాళులు అర్పించారు



# నర్మెట్ట మండల కేంద్రంలో సేవలల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాలు

## ప్రజా గొంతుక న్యూస్//నర్మెట్ట

మండల కేంద్రంలోని అంగడి దగ్గర సేవాలాల్ సేన ఆధ్వర్యంలో సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకలను నర్మెట్ట మండల సేవాలాల్ సేన అధ్యక్షులు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా సేవాలాల్ సేన యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్ సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రమేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. 200 సంవత్సరాల క్రితమే నవ సమాజ నిర్మాణం కోసం సేవాలాల్ వేసిన బాటలు చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఖండాలు అభివృద్ధి చెందేదాక ఆ మహనీయుని స్ఫూర్తి కొనసాగుతూనే ఉంటుంది. ప్రకృతిని సమాజాన్ని అర్థం చేసుకొని ప్రకృతి ధర్మాలనుండి సామాజిక విజ్ఞానం పొంది యావత్ బంగారం సమాజానికి దిశా నిర్దేశం చేసిన మహెూన్నత వ్యక్తి సేవలాల్ . నవ సమాజ స్థాపకుడు సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి మండలం రాంజీ నాయక్ తండాలో భీమా నాయక్ దార్మీని భాయి దంపతులకు జన్మించారు. సేవలాల్ మహారాజ్ 12 సంవత్సరాల వయసులోనే సేవా మార్గం కోసం పరితపించారు. గోరు సమాజ్ గా పిలువబడే బంజారా బతుకుల్లో వెలుగు నింపిన ధన్యజీవి సంచారం వద్దు స్తిరనివాసమే ముద్దు అంటూ బంజారాల అభివృద్ధిని ఆకాంశించిన తారాజువ్వ సేవలాల్. ఆధునిక సమాజం చేసే దోపిడి నుండి రక్షించబడాలని హితబోధ చేస్తూ దేశం మొత్తం సంచరించిన ధైర్యశాలి. బంజారాల జీవనాధారమైన అడవి సంపద నీళ్లు వనరులు పచ్చిక మైదానాలను కాపాడుకోవాలన్నారు. ప్రకృతిని మానవ మనుగడ కోసం ఉపయోగించుకోవాలన్నారు. ఆధునిక మానవుని అత్యాశతో ప్రకృతి వనరులను దోపిడీ చేయడానికి ఆనాడే వ్యతిరేకించారు. బంజారాలు స్వయం పాలకులుగా మారాలని తండాల్లో నాయక్ కారోబార్ దావో నస్సాబి వంటి పాలన పద్ధతులు ఉండాలని సూచించారు. తండాల్లో ఎర్రజెండా ఎగిరితే తండా అనుకుంట ఎర్రతలపాగ కడితే గోరుబాయి అని బంజారాలకు ఉపదేశించారు. ప్రకృతి నుండి వేరు పడకుండా ప్రకృతినే ఆరాధించాలన్నారు. సేవాలాల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి బంజారా పౌరుడు ప్రయత్నించాలన్నారు. గోరు సమాజం ఉన్నంతకాలం బంజారాల చైతన్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని కర్తవ్య బోధన చేశారు. బంజారా సంస్కృతి పుట్టుక పెళ్లి చావు భాష వేషాధారణ పండుగలపై పాతాళ ప్రభావం పడకుండా జీవించాలన్నారు. ఆధిపత్య సంస్కృతిని బలవంతంగా రుద్ది బంజారాల ఉనికిని ప్రశ్నార్థకం చేసే వారిపట్టు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్కపేట గ్రామ సర్పంచ్ రజిత రవీందర్ గారు, సేవాలాల్ సేన ఉపాధ్యక్షులు సుమన్ నాయక్, ప్రధాన కార్యదర్శి వినోద్ , మలకపేట మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సురేష్ నాయక్, జిల్లా నాయకులు భీంసింగ్ , బొమ్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు కిష్టయ్య , అశోక్, సురేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ, సేవలాల్ సేన జిల్లా నాయకులు అరుణ్ నాయక్, సీనియర్ నాయకుడు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు






## భద్రాచల నియోజకవర్గాన్ని ఆదుకునే నాథుడే లేడా.దాడ్డి తాతారావు

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం ప్రజలు సరైన రవాణా మార్గం లేక అష్టకష్టాలు పడుతున్నారు. భద్రాచలం నుంచి వెంకటాపురం వెళ్ళే రహదారులు అధ్వానంగా తయారయ్యాయి.ఏకన్నగూడెం వద్ద బ్రిడ్జి కృంగి పోయి రెండు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం కానీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదు తూరుబాక వద్ద రోడ్డు కృంగి 6 నెలల అవుతున్న డైవర్షన్ ఇచ్చి చేతులు దులుపుకున్నారు తప్పితే శాశ్వత పరిష్కారం మాత్రం చూడడం లేదు రేపు వర్షా కాలం వస్తే ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో రహదారి సౌకర్యం లేక నాన ఇబ్బందులు పడాల్సివస్తుంది.ముఖ్యంగా లారీలు అధిక వేగంగా వెళ్ళడం వలన ప్రతీ రోజు యాక్సిడెంట్ లు జరుగుతూ నియోజకవర్గంలో ప్రతిరోజూ ఎవరో ఒకరు మృతి చెందుతున్నారు.తాలిపేరు బ్రిడ్జిపై వాహనాలు ప్రయాణం చేయలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు.అనేక సార్లు ఆర్ అండ్ బీ వారికి చెప్పడం జరిగింది వారు తూతూ మంత్రం చర్యలు తీసుకోవడం తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదుప్రజాప్రతినిధులకు ఇసుక ర్యాంపులపై ఉన్న ప్రేమ ప్రజానికనిపై కానీ అభివృద్ధి పై కాని లేదు ఈ నియోజకవర్గంకి సంబంధించి జిల్లాలో నలుగురు మంత్రులు వున్న ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదు కనీసం ఆ దిశగా అడుగులు కూడా వేయడం లేదు ఇకమీదట వారు అదే ధోరణితో వుంటే బిఆర్ఎస్ పార్టీ తరుపున మేము ప్రజల పక్షాన ప్రత్యేక పోరాటానికి దిగడానికి సిద్ధంగా వున్నాము.ఇకనైనా ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి ఎన్నికల్లో వారు నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి అని డిమాండ్ చేస్తున్నాం.

## శ్రీ మారుతి నగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం

శ్రీ మారుతి నగర్ కాలనీ అధ్యక్షుడు కర్ణకోట నరేష్

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో



మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి సహకారంతో, బడంగ్‌పేట్ కార్పొరేషన్ 28వ డివిజన్ మాజీ కార్పొరేటర్ %ఉ% బిఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ ఆధ్వర్యంలో శ్రీ మారుతి నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్, అవుట్‌లెట్ పనులు పూర్తయ్యాయి.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు కర్ణకోట నరేష్ మాట్లాడుతూ %-% "మా కాలనీ ఆవిర్భావం నుండి డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం వల్ల, ముఖ్యంగా గత 10 సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కార్పొరేషన్ మాజీ పాలకవర్గం, అధికారులు ప్రత్యేక చొరవతో ఎట్టకేలకు మా కాలనీ డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది" అని పేర్కొన్నారు.సూర్ణగంటి అర్జున్ కాలనీవాసుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు.గణేష్, తిరుపతయ్ నాగభూషణం, సాయి రెడ్డి, అర్జున్, వేణు, సత్య ప్రవీణ్, ప్రదీప్, మూర్తి, కృష్ణయ్య, నవీన్, మోహన్, విట్టల్ గిరి, రామారావు, నాగరాజ్, జైపాల్ రెడ్డి, ప్రవీణ్, రమేష్, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పరమేష్, కిరణ్, గోపి, చక్రపాణి, వెంకట్, నరసింహ, రవి తదితరులు పాల్గొన్నారు.ప్రభుత్వం, స్థానిక నాయకుల సహకారంతో ఈ డ్రైనేజ్ సమస్య పరిష్కారం కాలనీవాసుల ఆరోగ్యానికి మరియు కాలనీ అభివృద్ధికి దోహదపడుతుంది. ప్రజా సమస్యలను పట్టించుకోవడం, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడం అభినందనీయం. కలిసికట్టుగా మరిన్ని మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. శ్రీ మారుతి నగర్ కాలనీలో ఇంకా ఎక్కువ అభివృద్ధి జరిగేలా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధుల సహకారం కొనసాగాలని కాలనీవాసులు ఆశిస్తున్నారు.

## బీటెక్ పట్టభద్రులకు "బీఎఫ్ఎస్ఐ - స్కిల్లింగ్"కోర్సు...

### జీసీసీలలో తెలంగాణ యువతకు ఉద్యోగాలు దక్కేలా చొరవ...

### రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)లో తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలు దక్కేలా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. అనుకూలమైన వాతావరణం ఉండటంతో హైదరాబాద్ జీసీసీలకు హబ్ గా మారుతోందన్నారు. ప్రస్తుతం నగరంలో 355 జీసీసీలుండగా, 3లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. ప్రముఖ దిగ్గజ కంపెనీలు కొత్తగా తమ జీసీసీలను ఇక్కడ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్(బీఎఫ్ఎస్ఐ) రంగంలో ఏర్పాటవుతున్న జీసీసీల సంఖ్య పెరుగుతుందన్నారు. బీఎఫ్ఎస్ఐ కన్సార్షియం,ఎక్విప్ సహకారంతో స్కిల్ యూనివర్సిటీ ద్వారా బీఎఫ్ఎస్ఐ జీసీసీలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులుగా తెలంగాణ యువతను తీర్చిదిద్దాలని సంకల్పించామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా బీఎఫ్ఎస్ఐ – స్కిల్లింగ్ పేరిట ప్రత్యేక ప్రోగ్రాం ను ప్రారంభించినట్లుగా చెప్పారు. బీటెక్ పట్టభద్రులకు నాలుగు నెలల పాటు బ్యాంకింగ్ ఆపరేషన్స్, ఫైనాన్షియల్ మార్కెట్స్, ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకింగ్, సాఫ్ట్ వేర్, ప్రోగ్రామింగ్, అప్లికేషన్ అండ్ డేటాబేస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, సాఫ్ట్ స్కిల్స్ తదితర అంశాలపై తర్ఫీదునిస్తామన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు ప్లేస్ మెంట్స్ పొందేలా సహకరిస్తామన్నారు. ఈ కోర్సు కోసం ప్రత్యేకంగా ఎలాంటి ఛార్జీలు వసూలు చేయమని, కేవలం సర్టిఫికేట్, ఇతర అడ్మినిస్ట్రేటివ్ అవసరాలకు ఒక్కసారి రూ.5వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ కోర్సులో శిక్షణ పొందేందుకు అర్హులైన అభ్యర్థులను ప్రత్యేక పరీక్షను నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. ఈ దఫా కోర్సుకు 1320 మంది బీటెక్ పట్టభద్రులు రిజిస్టర్ చేసుకున్నారన్నారు. వీరందరికి ఆదివారం గచ్చిబౌలీలోని ఇంజినీరింగ్ స్టాఫ్ ఆఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఈఎస్ఐసీ) ప్రాంగణంలో పరీక్షను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. ఉద్యోగాలు కోసం ప్రయత్నిస్తున్న పట్టభద్రులు స్కిల్స్ యూనివర్సిటీ వెబ్ సైట్( %ఎఅంబ.అఅ% )ను తరచూ సందర్శించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు.

## విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి



ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శి లు నల్లబెల్లి జగదీష్– కోరే రమేష్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నాగార్జునసాగర్ నియోజకవర్గం: ఫిబ్రవరి :15

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండల మహాసభ కి ముఖ్య అతిథులు గా హాజరై మాట్లాడుతున్న సిఐటియుజిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదులు.తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నాయని విద్యార్థులకు అందవలసిన స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిల విడుదల చేయకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యార్థుల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా పాఠశాలకి సొంత భవనం లేక విద్యార్థులు అద్దె భవనంలో ఇబ్బందులు పడుతున్నారు అయినా కానీ కదుతున్నామని కాలయాపన చేస్తున్నారు కానీ విద్యార్థులకు సొంత భవనం అందించలేదు బీసీ బాయ్స్ హాస్టల్ కి కూడా సొంత భవనం లేక అద్దె భవనంలో ఉంటున్న పరిస్థితి నెలకొంది వీరికి వెంటనే సొంత భవనాలు నిర్మించి విద్యార్థులకు న్యాయం చేయాలి అధికారంలోకి రాకముందుకు రేవంత్ సర్కార్ విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పిన ముఖ్యమంత్రి కనీసం ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోమద్యం శాఖ మంత్రి వున్నాడు కాని విద్యాశాఖ మంత్రి లేనటువంటి పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో దాపురించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదర్శ పాఠశాలలో జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని గత ప్రభుత్వం గొప్పలు చెప్పి పేద మధ్యతరగతి విద్యార్థులకు మధ్యాహ్న భోజన అందిస్తామని చెప్పి మర్చిపోయిందని అందుకనే గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపారని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని చెప్పేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈనెల 19 ,20 తేదీలలో నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం కోసం నల్గొండ పట్టణ కేంద్రంలో జరిగే 45వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శి లుగా నాగరాజు బూడిగాపాక వర్షిత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కమిటీ సభ్యులుగా దత్తు,కార్తీక అజయ్ దుర్గ ప్రసాద్ శివాని మధుప్రియ క నవీన్, ఎన్నుకోవడం జరిగింది , వర్షిత్,అంజి,శివ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనేతరుల ను వలసలు రాకుండా నిరోధించాలి

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం సుబ్బంపేట పంచాయతీ పరిధిలో గల ఏదిర గుట్టల శ్రీ సమ్మక్క సారలమ్మ సన్నిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశం రాష్ట్ర కార్యదర్శి పూనేమ్ సాయి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్రం రాకముందు రాజ్యాంగం అటవీ చట్టాలు రాక ముందు నుంచే ఆదివాసులు అడవిలో సాంప్రదాయ పోడు వ్యవసాయం చేస్తూ అడవిలో పలసాయాన్ని సేకరిస్తూ జీవించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తుందని అలాంటి ఆదివాసులకు ప్రత్యేకమైన ఏజెన్సీ గోండ్వానా భూభాగంలోకి వలస గిరిజనేతరులు ఏజెన్సీ లోకి దొడ్డిదారిన సొరబడి ఆదివాసుల హక్కుల సంప్రదాయాలపై దాడులకు పూనుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అమెరికా అధ్యక్షులు వలసదారులతో అమెరికా అస్తిత్వం కనుమరుగై పోతుందని వలసలపై ఉక్కు పాదం మోపుతున్నారని.మరి షెడ్యూల్ ప్రాంతాలలో కూడా వలస గిరిజనేతరుల వలన ఆదివాసిల అస్తిత్వానికి పెను ప్ర మాదం పొంచి ఉన్నందున మోడీ కూడా షెడ్యూల్ ప్రాంతాలలో వలసలు రాకుండా వలస నిరోధక చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.ఐదవ షెడ్యూల్ గోండ్వానా భూభాగం మొత్తం వలసలతో నిండు పోతూ ఆదివాసీల జనాభాను మైనార్టీలో నెట్టు వేయబడే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తుందని దానిలో భాగమే జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు ఖరారు.చేయాలనే వలస గిరిజనేతరుల డిమాండ్ తెర పైకి వస్తుందని కావున రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల మనుగడపై ప్రత్యేకమైన దృష్టి సారించి ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లోకి ఇతర వలస గిరిజనేతరులు ఉభయ తెలుగు రాష్ట్రాలలోకి ఎవరు రాకుండా వలస నిరోధక చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి14,కొండమల్లేపల్లి.



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవలాల్ మహారాజ్ 286వ జయంతిని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కొండ మల్లేపల్లి మండల అధ్యక్షులు లాలు నాయక్,ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్,ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సేవా లాల్ మహారాజ్ చిత్రపటాన్ని పూలమాల వేసి నివాళు లు అర్పించారు . తద్దనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి మల్లెల గుట్టపై ఉన్న బంజారా భవన్ దగ్గర భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పిఏస్సిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాసార్ల వెంకటేశ్వర్లు,బక్కులు, బూడిద మల్లేష్, మండల కేంద్రంలోని ఉన్న బంజారా మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డ్ సభ్యులు 26 గ్రామ పంచాయతీల నుంచి వచ్చిన బంజారా నాయకులు, బావోజీలు తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్

బంజారాల హక్కుల స్ఫూర్తి ప్రదాత సంతు సేవాలాల్ మహారాజ్ భూమి పూజ పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం సాల్విడ్ గ్రామ పరిధిలోని డిప్లా నాయక్ తండ గ్రామ పంచాయతీలో సద్గురు శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని సంత్ శ్రీ సేవాలాల్ చిత్రపటానికి పూలు వేసి పూజ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం, బంజారాల హక్కుల స్ఫూర్తి ప్రదాత సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సమాజంలో బంజారాల జాతి చైతన్యం కోసం వారి యొక్క హక్కుల కోసం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేసినారని కొనియాడారు. అదేవిధంగా బంజారాల అభివృద్ధికి బాటలు వేసినటువంటి గొప్ప మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అన్నారు.ఈ దేశంలో బంజారాల కోసం వారి యొక్క అభివృద్ధి కోసం ఎంతగానో తాపత్రయపడి వారికి సమాజంలో ఒక గౌరవమైనటువంటి స్థానాన్ని కల్పించినటువంటి మహెూన్నతమైన వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ అని తెలిపారు.సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారా మిత్రులకు అదేవిధంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సేవాలాల్ మహారాజ్ యొక్క ఆశయాలకు అనుగుణంగా సామాజిక వర్గం యొక్క అభివృద్ధికి పాటుపడే విధంగా మెలగాలని వారి ఆశయ సాధనలో బహుజనులందరూ ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య,మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు,బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్,మండల పార్టీ కార్యదర్శి గోపాల్ నాయక్,ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు శివరాం నాయక్,విట్టల్, జిల్లా యువ నాయకులు రవీందర్ నాయక్,సాల్విడ్ విట్టల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బంజారాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ గంధం లక్ష్మి కి వీడ్కోలు పలికిన సిబ్బంది

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి(నవీన్):



వరంగల్ జిల్లా డిస్టిక్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ గంధం లక్ష్మికి వీడ్కోలు పలికిన ఆఫీస్ సిబ్బంది మేడం గంధం లక్ష్మి ఆఫీస్ పరంగా అప్లికేంట్స్,సీనియర్ సిటిజన్స్,వికలాంగులకు త్వరత్వరగా సేవలంది ప్రజల మన్నలు పొందిన(వరంగల్ ఆర్ టి ఓ)గంధం లక్ష్మి ఆఫీస్ పరంగా సహాయ సాహాకారాలు అందించినందుకుగాను సిబ్బంది మరియు సెక్యూరిటీ గార్డ్స్ కృతజ్ఞలు తెలిపారు.

# యువత క్రీడల పట్ల సరైన శ్రద్ధ వహించాలి మాజీ జెడ్పీటిసి పసునూరి యుగంధర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి14,కొండమల్లేపల్లి.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించినటువంటి కొండమల్లేపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఉమ్మడి నల్గొండ జిల్లాల నుండి దాదాపు 52 టీములు వచ్చి ఈ యొక్క క్రికెట్లో పాల్గొనగా 15 రోజులు హెూరాహెూరిగా ఇరుజట్లు పోరాడి లాస్ట్ కి గుర్రంపోడు బోయ గూడెం ఫైనల్ కి చేరాయి ఫైనల్లో ఇరుజట్లు పోరాడి మొదటి బహుమతి బోయగూడం టీం అందుకుంది రెండవ బహుమతి గుర్రంపూడు మూడు నాలుగు ప్లేస్లలో దేవరకొండ మల్లేపల్లి ఏ వన్ బేకరీ అందుకోవడం జరిగింది. ఈ యొక్క టోర్నమెంట్ కి కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఉన్న యువత దాతలుగా ముందుకొచ్చి ముఖ్యంగా నరందాస్ పవన్ అభిషేక్ నాయక్ జితేందర్ యాదవ్ లు ఈ యొక్క విజయంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కొండమల్లేపల్లి జెడ్పిటిసి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ. కొండమల్లేపల్లి మండల యువతకి నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని నాతోనే ఏలాంటి సహాయ సహకారులైన ఈ యొక్క యువతకు సహకరిస్తానని ఆయన అన్నారు. ఈ యొక్కకార్యక్రమంలో పాల్గొన్నవారు. ప్రథమ బహుమతి దాత. పి ఆర్ జె బ్రదర్స్. అలాగే టిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిషేక్ నాయక్. కాంగ్రెస్ పార్టీ నాయకులు జితేందర్ యాదవ్. టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సంఘపు మురళి,ఐతపాక సురేష, నవీన్, కుమార్,రాజు, ప్రభు,చారి,యువ మణికంఠ. జయశంకర్,సయ్యద్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలిపించు కోవాలి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట పట్టణంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాలు సమిష్టిగా కృషి చేయాలని ఏర్పాటు చేసిన సమావేశానికి వివిధ బీసీ సంఘాల నాయకులతో పాటు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ – సోల్తి సారయ్య గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలలో బీసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలు బలసర్చిన అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం నర్సంపేట నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి నీలారపు నరేందర్ యాదవ్, నియోజకవర్గ నాయకులు సాంబరాతి మల్లేశం, ఖానాపూర్ మండల అధ్యక్షుడు గంద్రాతి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కందికొండ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, మారపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలను కులగణనలో తక్కువ శాతం చూపించిన సర్వేమారంశ్రీనివాస్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: (మిర్యాలగూడ) నల్గొండ జిల్లా: ఫిబ్రవరి:15





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణలో వెల్లడైనా గణాంకాలలో పద్మశాలి కులంలో 12 లక్షలకు పై జనాభాతో పద్మశాలి ఉన్నారని తాజా సర్వేలో ప్రభుత్వం తెలియజేసింది. కానీ తెలంగాణ రాష్ట్రంలో దరిదాపు 15-16 లక్షల పద్మశాలి కులస్తులు ఉన్నారు.. మిర్యాలగూడలో పద్మశాలి కులస్తుల ఒక కార్యక్రమంలో మారం శ్రీనివాస్ కన్వీనర్ బీసీ జెఎసి మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు గత 13 సంవత్సరాల క్రితమే 12 లక్షల పద్మశాలీలు ఉన్నారని గతంలోనే తెలిసినది, కానీ ఇప్పుడు ప్రభుత్వం పద్మశాలీలను సర్వలో భాగంగా తక్కువ శాతం చూపించటం బాధాకరమైన విషయం గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేయడం జరిగినది కానీ వెల్లడించలేదు, గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ గణాంకాలను వెల్లడించినట్లయితే పద్మశాలి కులస్తులు దరిదాపు 15 లక్షల నుండి 16 లక్షల జనాభా ఉండే అవకాశం ఉంది, ప్రభుత్వం మళ్లీ కులగణన లెక్క చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించినందున అన్ని కులాల వారు సంతోషం వ్యక్తం చేస్తూ కులగణన పాక్షికంగా అన్ని కులాల వారి లెక్క జరిపించాలని ప్రభుత్వాన్ని పద్మశాలి కుటుంబాల తరపున విన్నవించుకుంటు పద్మశాలి కులస్తులు ప్రతి ఒక్కరు కులగణలో పేర్లు పద్మశాలి కులం నమోదుకు ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి సహకరించాలని, అదేవిధంగా అన్ని కులాల వారు నమోదు చేసుకోవడంలో భాగస్తులు కావాలని పత్రికా, మీడియా ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ నల్గొండ సూర్యాపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యేశాల విశ్వకుమార్, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు గజ్జి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ :హాలియా ఫిబ్రవరి:15




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా స్థానిక కృష్ణవేణి పాఠశాలలోస్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా చాలా చక్కగా అలరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి విద్యార్థినీ,విద్యార్థులను మంచిగా చదువుకొని గొప్ప గొప్ప స్థానాలలో నిలిచి ఉపాధ్యాయులకు పాఠశాలకి మంచి పేరు తేవాలని కోరుకుంటున్నామని అన్నారు




# రాకేష్ స్పందన ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

దుగ్గొండి మండలం బంధంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దగ్గుల రమా - రాజు గార్ల కుమారుడు రాకేష్ - స్పందన రిసెప్షన్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.జిల్లా పరిధిలోని పరిశ్రమలు,వ్యాపార సముదాయాలు,కాలనీలు మరియు ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయనితెలిపారు.దొంగతనాల నివారణకు,రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.జిల్లాలోని ప్రధాన రహదారులు,ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు పరిశ్రమల యాజమాన్యాలు,వ్యాపారస్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు మరియు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు.కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# వరంగల్ తూర్పు లో ముందస్తుగా కేసీఆర్ జన్మదిన వేడుకలు,వృక్షర్చన పోస్టర్ ఆవిష్కరించి మొక్కను నాటిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్)

:ఈ నెల 17 న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా రాష్ట్రం,దేశంతో పాటు సమస్త భూగోళాన్ని నివాసయోగంగా మార్చాలని సంకల్పంతో గ్రీన్ ఇండియా చాలెంజ్ పేరుతో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ నిర్వహిస్తున్న ఈ మహోత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త పాల్గొని మూడు మొక్కలు నాటలానే ఈ కార్యక్రమం యొక్క పోస్టర్ ను ఉర్సు నాగమయ్య దేవస్థానం లో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆవిష్కరించారు.అనంతరం మొక్కలను నాటి సెల్ఫీ తీసి కార్యకర్తలకు ఈ కార్యక్రమం గురించి వివరించారు.ఈ విధంగా నరేందర్ మాట్లాడుతు....ఈ నెల 17న కేసీఆర్ జన్మదిన సందర్భంగా జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపునిచ్చిన మహా వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు లోని ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆ రోజు మూడు మొక్కలను నాటి పర్యావరణని కాపాడుకోవాలి,ఈ మొక్కలను నాటి వాటిని మహా వృక్షాలుగా చేసి ఈ రాష్ట్రాన్ని పచ్చని తెలంగాణగా ఉంచాలని,అదేవిధంగా కేసీఆర్ జన్మదిన సందర్భంగా ప్రతి కార్యకర్త ఈ “వృక్షర్చనా” కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నరేందర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ టి.రమేష్ బాబు,మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్,41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్,డివిజన్ అధ్యక్షులు,మహిళా నాయకురాలు,యూత్ నాయకులు,ముఖ్యనాయకులు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# జిల్లా పంచాయతీ అధికారి పర్యటన

ప్రజా గొంతుక ఎలిగేడు

వేసవిలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుంటే చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆదేశించారు గ్రామంలో పైపులు లీకేజీ పనులు నర్సరీ పారిశుద్ధ పనులు పరిశీలించి తాగు సూచనలు చేశారు ఎలిగేడు గ్రామపంచాయతీలో ఎలిగేడు మరియు జూలపల్లి పంచాయితీ కార్యదర్శులు మరియు ఈ -పంచాయతీ ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఇంటి పన్నులు 100% వసూలు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీఓ జూలపల్లి, ఎంపీ ఓ ఎలిగేడు , జూలపల్లి మండలాల పంచాయతీ కార్యదర్శులు ఈ- పంచాయతీ ఆపరేటర్లు పాల్గొన్నారు



# పెళ్లి వేడుకల్లోపాల్గొన్న సంకాపురం. రాముడు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

జోగులాంబగద్వాలజిల్లా కేంద్రం లోని ఎస్ వి గార్డెన్స్ లో గద్వాల జిల్లాపార్చర్లగ్రామానికి,చెందిన,సురేందర్ రెడ్డి కుమారుడు హరిప్రసాద్ రెడ్డి వెడ్స్ హాస్య రెడ్డి ల వివాహమహోత్సవానికి ముఖ్యఅతిథిగాఅయిజ మండల సింగిల్ విండో మాజీఅధ్యక్షులు,సంకాపురం.రాముడుముఖ్యఅతిథిగాపాల్గొనీ,నూతనవధూ,వరులకుఅక్షింతల ంవేసి,ఆశీర్వదించి శుభాకాంక్షలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలోనౌరోజీ క్యాంపు మాజీ సర్పంచ్ భద్రయ్య,కళాకారులసంఘం కార్యదర్శితిమ్మప్ప తదితరులుపాల్గొన్నారు

# మహిళా జాబ్ మేళాలో మహిళలందరూ పాల్గొనండి!

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, టాస్ట్ సిఒఒ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో

మహిళలకు అద్భుత అవకాశము! ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో

ఒక మంచి ఉద్యోగం కోసం చూస్తున్నారా?ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో మహిళల కోసం ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించబడుతోంది.ముఖ్యమైన అర్హతలు.పదవ తరగతి (పాస్/ఫెయిల్), ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, నర్సింగ్ తదితర కోర్సులు చదివిన 18-30 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళలు పాల్గొనవచ్చు.ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాలో పాల్గొంటారు. ఉద్యోగం పొందినవారికి ఉచిత బస్సు సౌకర్యం %-% రోజూ కల్వకుర్తి నుంచి కంపెనీకి బస్సు ఏర్పాటు.రెండు పూటల భోజనం కంపెనీ అందిస్తుంది. ఈ.ఎస్ .ఐ , పిఫ్ సౌకర్యాలు కంపెనీ ద్వారా లభిస్తాయి.ఎందుకు పాల్గొనాలి?మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న జాబ్ మేళా %-% స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించేందుకు అద్భుత అవకాశం.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యంగా ఎన్నో సేవలుఅందిస్తున్నారు.మహిళలు తమ స్వంత గుర్తింపు పొందాలి, ఆత్మవిశ్వాసంతో జీవించాలి అనే లక్ష్యంతో ఈ మేళా ఏర్పాటు. కల్వకుర్తి పట్టణం మరియు పరిసర ప్రాంతాల మహిళలు, యువతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగం పొందండి!




# కోనేరు యాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ కొండమల్లేపల్లి మండల యువనాయకులు అభిషేక్ నాయక్.

ప్రజా గొంతుక న్యూస్ ఫిబ్రవరి14,కొండమల్లేపల్లి.



కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాకల గ్రామానికి చెందిన కోనేరు ఆంజనేలు గత నాలుగు రోజుల కిందట అనారోగ్యానికి గురై మృతి చెందడం బాధాకరమని అని బిఆర్ఎస్ పార్టీ మండల యువనాయకులు అభిషేక్ నాయక్ అన్నారు.శనివారం పెండ్లిపాకల గ్రామములో కోనేరు యాదమ్మ కుటుంబ సభ్యులను అభిషేక్ నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 8000 రూపాయల ఆర్థిక సహాయం, 50 కేజీల బియ్యం అందిచడం జరిగింది.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో %దీ=ాా% పార్టీ నాయకులు ఏటెల్లి రాంబాబు, పిల్లి పరమేష్, బీనమోని ఎల్లయ్య ,నేతల్లా లింగం,నేతల్లా కొండల్ , మేకల సందీప్,బీనమోని ఆంజనేలు,గుండాల వెంకట్, గుండ్ల రమేష్ , బీనమోని సాలయ్య, మేడం యాదయ్య ,ఏడ్పుల ఆంజనేలు,కావటి వెంకటేష్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించిన.. గుండెట ఐలయ్య యాదవ్,

ప్రజా గొంతుక ఓదెల మండల ప్రతినిధి :



ఓదెల మండలం లంబాడి తండ గ్రామంలో జై సేవా లాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా ఉద్యమకారుల పోరం ఆధ్వర్యంలో భగవంతుని దర్శనం చేసుకొని మా ఉద్యమకారుల ఆశయాలు నెరవరాలని కోరుకుంటూ.. ఆనాడు గిరిజనులకు ఎంతో గాను ఆరాధ్య దైవం అయినటువంటి సేవాలాల్ మహారాజ్ ఆనాడు గిరిజనల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి లంబాడీల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది ఆయన కృషి మరువలేనిది ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు పెద్దపెల్లి జిల్లా మాజీ మార్కెట్ చైర్మన్ గుండెట ఐలయ్య యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ గుగోతుల పరిష నాయక్,మాజీ డైరెక్టర్ భూక్య సేవినాయక్, గుగోలోతు లక్ష్మణ్ మాజీ కార్పొరేషన్ మెంబర్ గుగులోతు స్వామి, గుగ్గులోతు రాజు, బానోత్ తుకారాం, గుగ్గులోతు కుమార్, గుగ్గులోత్ సంజయ్, కుమార్, బానోత్ రాజకుమార్ గట్టు రాము, గుగ్గులోతు నిమ్మ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి మహా యాగంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

నస్పూర్ మున్సిపాలిటీ లో శనివారం శ్రీ కృష్ణ కాలచక్రం శ్రీ వైష్ణవ అయుత చండి అతిరుద్రం శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం 86 వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు దీనికి ముఖ్యఅతిథిగా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు భగవంతుడి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కులం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాంటెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్,మహిళ మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకట్ రాంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్,మహిళ మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకట్ రాంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్మీడియాతో మాట్లాడుతూ ఈ విదంగా అన్నారు.ఇంత ఎగిసి ఎగిసి మాట్లాడుతున్నా రేవంత్ రెడ్డి ముందు రాహుల్ గాంధీ ది ఏ కులమో చెప్పాలని డిమాండ్ చేశారు.నీలాగా అడ్డగోలుగా మాట్లాడిన వ్యక్తులు చరిత్రలో కలిసిపోయారని కీలక వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డి మాటల్లో చేతగానితనం కొట్టొచ్చినట్లు కనపడుతుందని వ్యాఖ్యానించారు.కుల గణనలో పాల్గొనాలని ఏ చట్టంలోనైనా ఉన్నదా? అని ప్రశ్నించారు.సామాజిక బహిష్కరణ చేయడానికి రేవంత్ రెడ్డి ఎవరని ప్రశ్నించారు.అసలు మోడీ గురించి మాట్లాడే నైతిక అర్హత రేవంత్ రెడ్డి కి లేదని మండపడ్డారు.ప్రధాని మోడీ క్యాబినెట్లో 17 మంది బీసీ మంత్రులు ఉన్నారని,మరి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో ఉన్నది ఇద్దరే మంత్రులేనని ఎద్దేవ చేశారు. ఏదైనా మాట్లాడే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని హితువు పలికారు.మోడీ కులం ఓసి నుండి బిసి కి వచ్చినట్లు రేవంత్ రెడ్డి ఇప్పుడే కనిపెట్టినట్లు మాట్లాడుతుంటే నవ్వొస్తుందని అన్నారు.ఎన్నికల్లో హామీలిచ్చి గెలిచిన తర్వాత ప్రజలకు అమలు చేయలేని వ్యక్తి ముఖ్యమంత్రి మీకు ప్రధానమంత్రి గురించి మాట్లాడె నైతిక హక్కు లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, బిజారం రామచంద్రయ్య,గిరిజన మూర్చ మండల అధ్యక్షులు మహేష్ నాయక్,బురకొండ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తె మెట్టెలు అందజేత.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 15:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, పాంబండ గ్రామంలో పేదగొల్ల శివులు బాగ్యమ్మ కూతురు మహేశ్వరి వివాహానికి, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నుండి పుస్తె మెట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనిత రాజశేఖర్ గౌడ్,మాజీ ఉప్పసర్పంచ్ కమ్మరి వెంకటేష్, డీలర్ శేఖర్,మాజీ ఉప్పసర్పంచ్ భూమయ్య,తూప్రాన్ రాజు,గొల్ల ఆంజనేయులు,వడ్ల భాస్కర్, కలకంటి యాదగిరి,దొడ్లే రాము, ఎర్ర శ్రీను,చింతకాడి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17న కేసీఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల శనివారం



ఈ నెల 17న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు పురస్కరించుకుని జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు ఆధ్వర్యంలో మొక్కలు నాటినారు అనంతరం దివాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు,పది సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముక్కోటి దేవుళ్ళ ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని కోరినారుఈ కార్యక్రమంలో యువజన నాయకుడు నడిపల్లి విజిత్ రావు మండల పార్టీ అధ్యక్షులు అక్కూరి సుబ్బయ్య, సెక్రెటరీ మెరుగు పవన్ ,మహిళా నాయకురాలు అత్తి సరోజ,మాజీ కౌన్సిలర్లు వంగ తిరుపతి కుర్మిళ్ళ అన్నపూర్ణ, నాయకులు గోగుల రవీందర్ రెడ్డి,ఎర్రం తిరుపతి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# వలిగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా పెద్దిటి దామోదర్ రెడ్డి

వలిగొండ ఫిబ్రవరి 15 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన పెద్దింటి దామోదర్ రెడ్డి (నమస్తే తెలంగాణ)ని ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన వలిగొండ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో గౌరవ అధ్యక్షునిగా శివనాధుల రమేష్ (సాక్షి ),ఉపాధ్యక్షులుగా ఎమ్మే బాలరాజ్ (వార్త )గన్నేబోయిన నరసింహ (ప్రజా దర్బార్) ప్రధాన కార్యదర్శిగా దోగిపర్తి సంతోష్ (సూర్య వెలుగు) కోశాధికారి రాపోలు పవన్ కుమార్ (వాస్తవం) సహాయ కార్యదర్శిగా కట్ట శ్రీనివాస్ (దిశ) సలహాదారులుగా గోదా అచ్చయ్య (నేటి వాస్తవాలు) ఆలకుంట కృష్ణ (వార్తా వేదిక)తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన పెద్దింటి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతోపాటు,జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని ,తనను ఎంతో నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్న జర్నలిస్ట్ మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు కదిరెని సురేష్ ,దేశీరెడ్డి వెంకట్ రెడ్డి, ఎల్లంకి రాజు, ఎర్ర శ్రీకాంత్, సుక్క గణేష్, పల్లెర్ల సుధాకర్, వడ్డేమాన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# కొత్త తరహా మోసానికి పాల్పడుతున్న కొంతమంది దొంగలు

అప్పు ఇస్తామంటూ మాయమాటలు చెప్పి భూమి పట్టాలు చేసుకుని ఒక్క రూపాయి ఇవ్వకుండా పోను లేపకుండా పరారైన వైనం అమాయకమైన బాధిత రైతులకు భూమి తిరిగి వాళ్ల పేరు మీనా భూమి రిజిస్ట్రేషన్ చేసి వాళ్ళకి న్యాయం చెయ్యాలి ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న దొంగలపై చట్టపర్యమైన చర్య తీసుకోవాలని కోరుతున్నాం పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆశ్రయించిన బాధితులను కలిసి ఈ సందర్భంగా పిఎన్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కొంతమంది రియల్ ఎస్టేట్ బ్రోకరు షాద్నగర్ సంబంధించి షాబాద్ సంబంధించిన వ్యక్తులు కుల్కచర్ల,గండిడ్ మండలంలో దోమ మండలం కులకచర్ల పర్యటిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు.ఇటు వలె అంతారం గ్రామానికి సంబంధించిన కొంతమంది రైతులకు గత నవంబర్ నెలల అప్పు ఇస్తామంటూ వచ్చి మధ్యవర్తులుగా ఒక వ్యక్తిని పరిచయం చేసుకొని ఒక వ్యక్తిని ఇంటి దగ్గరికి పంపించి మాడిగేషన్ మద్దతు రిజిస్ట్రేషన్ చేసుకొని మీకు డబ్బులు ఇస్తామని చెప్పి ఒక రూపాయి ఇవ్వకుండా ఎలాంటి పత్రాలు రాయకుండా ఫోర్జరీ సంతకాలతో దొంగ డాక్యుమెంట్స్ సృష్టించారని అన్నారు.రైతులు డబ్బులు ఇచ్చాకనే సంతకాలు పెడతాం అని చెప్పగా ఇదిగో కార్లు డబ్బులు ఉన్నాయి మీరు సంతకాలు పెట్టండి కోటి రూపాయలు ఇస్తానని చెప్పి తర్వాత కారులో డబ్బులు లేవు మర్చిపోయామని చెప్పి డూప్లికేట్ డబ్బులు లేని చెక్కులు ఇచ్చి ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా మాట్లాడకుండా పరారైన వ్యక్తులు మనోజ్,గణేష్,దేవి రెడ్డి,రత్నమ్మ గల వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి ఆ రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేయాలని తెలిపారు.అమాయకమైన బాధిత రైతులకు తిరిగి పట్టాలు చేయించాలని పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి తరుపున కోరుతున్నామని అన్నారు.స్థానిక ఎమ్మార్వో పాస్ బుక్ లేకుండా రైతులతో మాట్లాడకుండా ఎలా పట్టా చేశారో చెప్పాలని అన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేయాలని కోరుతున్నాం.పోలీస్ స్టేషన్ లో బదిత రైతులకు కలసి వాళ్లకు ధైర్యం ఇవ్వడం జరిగింది. వారికీ న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని,అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ నాయకులు హరికృష్ణ,లక్ష్మణ్, బాధిత రైతు కావలి లక్ష్మయ్య, కావాలి పాండు,శ్రీనివాస్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ భిక్షం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పీడిత ప్రజల విముక్తికై పోరాటం నడిపిన స్వాతంత్ర సమరయోధుడు,మాజీ పార్లమెంటు సభ్యుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం అని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. ధర్మ బిక్షం "103'జయంతి సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి, కొరకై నైజాం నవాబును ఎదిరించి తెలంగాణను విముక్తి చేయడంలో ధర్మ బిక్షం పాత్ర మరువలేనిదని, వేలాది ఎకరాల భూమిని భూస్వాముల నుండి పేదలకు పంచారని, భారతదేశంలో గీత వృత్తి రక్షణకై గీసే వానికి చెట్టు అనే నినాదంతో గీత కార్మికులకు అండగా నిలబడ్డారని నల్లగొండ జిల్లాలో విద్యార్థి సంఘాన్ని స్థాపించి హాస్టల్ ను ఏర్పాటుచేసి అనేకమంది విద్యార్థుల్ని చైతన్యం చేసిన నాయకుడు ధర్మబిక్షం గారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడుసార్లు ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా ఈ ప్రాంత ప్రజల సాగు తాగునీరు సమస్యలను పరిష్కరించడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడత రామలింగం, నీళ్ల బిక్షపతి, కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ఎలిగేడు



ఎలిగేడు మండల కేంద్రంలోని నా నేస్తం చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆర్షనపల్లి నర్సింగరావు వారి స్మారక ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు యాభై వేల రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా నా నేస్తం అధ్యక్షుడు ఆర్షనపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ నానేస్తం ట్రస్ట్ బాధ్యునిగా తమ నాన్న పేరు మీద కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. ట్రస్ట్ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు కట్ల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి వీరగోని లక్ష్మీనారాయణ గౌడ్ ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ వెంగల్ దాస్ అశోక్, భూసరపు శ్రీనివాస్ రంగు రాములు వీరస్వామి మల్లారెడ్డి రమేష్ శ్రీనివాస్, ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామా రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ని మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాచల నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు

.ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డిని,సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్ట రాగమయి ని హైదరాబాదులోని మంత్రి చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్, భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి బత్తుల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టైబెల్ట్ ఐడి కార్డుల వితరణ

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండలం శివాజీ నగర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శనివారం రామాజీపేట గ్రామానికి చెందిన వారి పారేపల్లి మురళి శోభ రాణి దంపతులు శనివారం విద్యార్థులకు టై బెల్టు ఐడి కార్డులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి. ఉపాధ్యాయులు నవ్య శ్రీ, మౌనిక తదితరులు పాల్గొన్నారు



# శాంతినగర్,ఎస్ఐగా, నాగశేఖర్, రెడ్డిబాధ్యతలు స్వీకరణ...

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

శాంతినగర్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నాగశేఖర్రెడ్డి శనివారం జిల్లాఎస్పీకార్యాలయంలో ఎస్పీ టి.శ్రీనివాస్ రావునుమర్యాదపూర్వకంగా కలిశారు.అంతకు ముందు,శాంతినగర్,పోలీసు సబ్,ఇన్సపెక్టర్గా నాగశేఖర్,రెడ్డిబాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగాఎస్ఐ మీడియాతోమాట్లాడుతూ,మండలంలోశాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమా లు,జూదం,అక్రమమద్యం తదితర వాటిపై ప్రత్యేకదృష్టిసారిస్తామన్నారు. పోలీసుసిబ్బంది నూతన,ఎస్ఐకి,శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకుముందుఇక్కడ పనిచేస్తున్నఎస్ఐసంతోష్ వనపర్తి జిల్లా వీఆర్ కు బదిలీపై వెళ్ళారు.

# హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 15:




మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన గుండం ప్రభాకర్ గుప్తా శివంపేటలో కిరాణం షాప్ నడుపుతున్నాడు అయితే ఆయన ఇప్పుడు ఒకసారి బైక్ పైన హైదరాబాద్ వెళ్ళేవాడు అయితే రెండు రోజుల క్రితం తన గోల్డ్ కలర్ హోండా యాక్టివా %బూ 35 దీ% 3539 హైదరాబాద్ వెళ్లగా అక్కడ ట్రాఫిక్ పోలీసులు ఆపి పెండింగ్ చలాన్ల కోసం చూడగా 4500 రూపాయలు 7 చలాన్లు ఉన్నాయని తెలుపగా ఓనర్ కంగుతిన్నాడు. హైదరాబాద్ ఎక్కువగా రాను నాకు చాలా ఉండవు నేను ప్రతి ఒక్క ట్రాఫిక్ నిబంధనను పాటిస్తాను అని ఈ చాలన్ లో చెక్ చేయగా తన నంబర్తో ఒక వైట్ కలర్ నకిలీ బైకు తిరుగుతుంది అన్న విషయం తెలిసింది దీంట్లో పోలీసుల నిర్లక్ష్యం కూడా లేకపోలేదు హెల్మెట్ లేదని సెల్ ఫోన్ డ్రైవింగ్ అని వేరేవరిదో %బూ 35 దీ% 3839. 1200 రూపాయల బైక్ చాలాన్లు కూడా పోలీసుల నిర్లక్ష్యం వల్ల ప్రభాకర్ గుప్త రావడం జరిగింది. ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని కోరుకుంటున్న బాధితుడు.

# అరగుంట పొలం కూడా ఎండిపోవద్దు .. ఏడిఈ మందడి సాగర్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



రబీ సీజన్లో అరగంట పొలం కూడా ఎండిపోవద్దని, ఆ విధంగా విద్యుత్ ఉద్యోగులు పనిచేయాలని నాంపల్లి విద్యుత్ ఏడిఈ మందడి సాగర్ రెడ్డి అన్నారు.శనివారం గుర్రంపోడు మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు రైతులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ,ఎక్కడ ఏ సమస్య ఉన్న వెనువెంటనే పరిష్కరించే విధంగా ఉండాలని,తమ స్థాయిలో లేని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.మండల వ్యాప్తంగా రైతులకు ఎక్కడైనా లో వోల్టేజ్ సమస్య ఉంటే ముందుగానే గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. విద్యుత్ ఉద్యోగులు రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి, లైన్మెన్లు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్గురు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 15) సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ బంజారా ట్రస్ట్ భవన్ లో బంజారాల గురువు, ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ 286 వ జయంతి ని పురస్కరించుకోని లోనావత్ పాండు నాయక్ అధ్యక్షతన ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి శనివారం ఘనంగా నివాళులు అర్పించి భోగ్ బండార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజు 17వ శతాబ్దంలోనే హింస, ధూమపానం, మద్యపానాలకు దూరంగా ఉండాలని గిరిజన సమాజాన్ని ఆధ్యాత్మిక వైపు మళ్ళించడంలో క్రియాశీలక పాత్ర పోషించాడని కొనియాడారు. భారతదేశ వ్యాప్తంగా గిరిజన సమాజంలో చైతన్యం తీసుకొచ్చి ఆదర్శ వంతులుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ బాబు నాయక్, రాష్ట్ర నాయకులు బాలాజీ నాయక్, లచ్చి రామ్ నాయక్, బిక్షం నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్, హరి నాయక్, వాంకుడోత్ వెంకన్న నాయక్, కాల్ రామ్ నాయక్, కేట్యా నాయక్, గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు పంతులాల్ నాయక్, లింగా నాయక్, దేవానంద్ నాయక్, జాను నాయక్, రాంజీ నాయక్, శంకర్ నాయక్, రాజేష్ నాయక్, సత్రు నాయక్,మాన్ సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు



# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి 286 జయంతి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



మంగ్య నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని లోక్య నాయక్ తండాలో... సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి 286 జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమం లో తండా పెద్ద మనిషి భూక్య అర్జున్ నాయక్ కరోబార్ లావుడ్య కేవుద్య దావు అజ్మీరా మంగ్య నాయక్ .. తండా వాసులు సునావత్ బలరాం నాయక్ భుక్య శంకర్ నాయక్ మలోత్ రాజు నాయక్ అజ్మీర భూమా నాయక్ భూక్యా భిక్య నాయక్ లావుడ్య భూమా నాయక్ మాలోత్ బాపురావు నాయక్ మాలోత్ నాగరాజు సునావత్ తిరుపతి రాజు నాయక్ భరత్ నాయక్ కళ్యాణ్ వంశి రాజెన్ రమేష్ చిన్ను తిరుపతి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు

# కాశీబుగ్గ,చింతల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ విజిట్ చేసిన డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. మోహన్ సింగ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):వరంగల్ జిల్లాలోని కాశీబుగ్గ మరియు చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ మరియు టీ.బీ నియంత్రణ అధికారి డాక్టర్.మోహన్ సింగ్ టీబీ నోటిఫికేషన్ అండ్ ట్రీట్మెంట్ కార్డ్స్ ను వెరిఫై చేయడం జరిగింది.ఏ.సి.ఎఫ్. క్యాంప్స్ నిర్వహించి నోటిఫికేషన్ పెంచాలి అని సూచించడం జరిగింది.అడల్ట్ బీ.సి.జీ. వాక్సినేషన్ రిజిస్ట్రేషన్ ను టీ.బీ.విన్ లో త్వరగా ఎంటర్ చేయాలి అని చెప్పారు.ప్రస్తుతం బర్డ్ ఫ్లూ ఎక్కువ విస్తరిస్తుంది. కాబట్టి బర్డ్ ఫ్లూ కి సంబంధించిన అవేర్నెస్ క్యాంప్స్ వైద్యాధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.అలాగే మిగతా 100 శాతం నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్ ఇన్ టైంలో కంప్లీట్ చేయాలని,హెల్త్ ఇండికేటర్స్ చెక్ చేసి ఇంప్రూవ్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల్,కాశి బుగ్గ వైద్యాధికారులు దిలీప్,కిరణ్,ఫార్మసిస్టు జోష్ణ,నర్సింగ్ ఆఫీసర్లు స్వప్న సబిత ,ల్యాబ్ టెక్నీషియన్ చంద్ర కిరణ్,అకౌంటెంట్ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు..



# జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి గా ఏకపక్ష నియామకం తగదు

విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మీలా వంశీ

ప్రజా గొంతుక న్యూస్,సూర్యాపేట: సూర్యాపేట:



జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా చల్లా లక్ష్మీ కాంత్ ను నియమిస్తూ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు ఏకపక్ష నిర్ణయంతో నియామక పత్రం అందజేయటం తగదని ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మీలా వంశీ ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోదాడ ప్రాంతానికి చెందిన వెంపటి వెంకటేశ్వరరావు జిల్లా అధ్యక్షుడి ఏకగ్రీవంగా నియామకంలో పూర్తి మద్దతు ప్రకటించి ఎన్నుకున్నామని తెలిపారు. నియామకం సందర్భంలో జిల్లా అధ్యక్షుడు సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులను సంప్రదించి అందరి నిర్ణయంతో ఎవరినైనా నియామకం చేస్తామని చెప్పారని దాన్ని తుంగలో తొక్కి జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా నియమించడం ఆర్యవైశ్యులు అవమానపరచడమేనని విమర్శించారు. ఆర్యవైశ్య సంఘంలో నిబద్ధతతో ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నానని వెల్లడించారు. ఆర్యవైశ్య ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షుడికి ఉన్న లక్ష్మీకాంత్ కు ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా ఎలా ఇస్తారని, అతనికి ఇచ్చిన మాకు అభ్యంతరం లేదు కానీ సంప్రదించకుండా ఉండడమే కాకుండా, ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేయకుండా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి పదవి ఎలా ఇస్తారని అన్నారు. ఆర్యవైశ్యుల సంఘాల్లో ఒక వ్యక్తికి ఒకే పదవి ఉండాలని ఆర్యవైశ్యులందరికీ తెలిసిన విషయమేనన్నారు.జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షుడిగా తాను ఉన్నా గాని ఏమాత్రం సంప్రదించకుండా ఇలాగే ఏకపక్షంగా నియామకాలు చేస్తే త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. రానున్న సూర్యపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవికి తాను నిలుస్తున్నానని లక్ష్మీకాంత్ కూడా తన సవాల్ ను స్వీకరించి పోటీలో నిలబడాలని పేర్కొన్నారు. ఆర్యవైశ్య మహాసభ సంఘంలో చల్లా లక్ష్మీకాంత్ ఎన్ని సభ్యత్వాలు చేర్పించాడో తెలపాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు యామా సంతోష్, వెంపటి రవితేజ, బెజగం ఫణి, కర్నాటి కృష్ణయ్య, కర్నాటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల పరిష్కారానికి కృషి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్

పట్టభద్రులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ అన్నారు.శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయికల్ మండలంలోని వీఎస్ గార్డెన్ లో పట్టభద్రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... పట్టభద్రుల ఓటు అనేది వజ్రాయుధం కంటే పదునైనదని, ఆగం కాకుండా ఆలోచించి ఓటు వేయండని పిలుపునిచ్చారు. మనం చదువుకున్న విజ్ఞులమని, పట్టభద్రుల శ్రేయస్సు కోరుకునే వాడినని ముఖ్యంగా ప్రజలతో ఉండేవాడిని ఎన్నుకోవాలన్నారు. ఎమ్మెల్సీఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వారి మెజార్టీతో గెలిపించాలని పట్టబద్రులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మునిపట్ల రాజేందర్, బ్రహ్మండబేరి నరేష్, సత్యం, జగన్ మరియు 200 మంది పట్టభద్రులు పాల్గొన్నారు.



# కామారెడ్డి లో జరిగిన డిక్లరేషన్ అమలు చేయండి



**ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి ప్రసాద్:**

2023 శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ జాతీయ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ కామారెడ్డిలో ప్రకటించిన బిసి మేనిఫెస్టోను కామారెడ్డి డిక్లరేషన్ హామీలన్నీ అమలు పరచాలనిఈరోజు ధర్మసాగర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విశ్రాంత ప్రొఫెసర్, తెలంగాణ ఉద్యమకారుడు ప్రముఖ సామాజిక వేత్త కూరపాటి వెంకటనారాయణ అన్నారు. గత 75 సంవత్సరాల నుంచి దేశ జనాభాలో 50 శాతం వరకు ఉన్న బీసీ ప్రజలు అభివృద్ధికి నోచుకోలేదని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లతో పాటు సివిల్ కాంట్రాక్టులలో 42 శాతం కేటాయింపు, ప్రతి సంవత్సరం బడ్జెట్లో 20000 కోట్ల రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాలలో బీసీ సబ్ ప్లాన్ ద్వారా లక్ష కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. బిసి యువత కొరకై ప్రతి సంవత్సరం 20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తూ నిరుద్యోగ యువతకు వివిధ కార్పొరేషన్ ల ద్వారా 20 లక్షల రూపాయల జీరో వడ్డీ సబ్సిడీ రుణాలతో ఉపాధి ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. బీసీ కులాలకు ప్రత్యేకంగా అత్యంత వెనుకబడిన కులాలకు ప్రత్యేక రాయితీలను ప్రకటించారు విద్యార్థులకు పూర్తి ఫీజు రాయితీలు, వివిధ చేతి వృత్తుల కులాలకు షాపింగ్ కాంప్లెక్సులు , గొల్ల కురుమలకు రెండవ దశ గొర్రెల పంపిణీ ఇంకా ఇతర కులాలకు ప్రత్యేక పథకాలు ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడి రెండవ సంవత్సరం గడుస్తున్నందున ఈ సంవత్సరం బడ్జెట్లో తగినంత నిధులు కేటాయించి సబ్ ప్లాన్ ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరిపే కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారుఇక దొంగే దొంగ అని బజారునపడి అరిచినట్లుగా కల్వకుంట్ల కుటుంబ సభ్యులు కవిత, కేటీఆర్ రామారావు, తన్నీరు హరీష్ రావు లు బీసీలకు అన్యాయం జరిగినట్లుగా బెంబేలెత్తి పోతున్నారు. కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వంలో తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం బీసీలను రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ ఉపాధి, విద్య , వైద్య ఉద్యోగ రంగాలలో నిర్దాక్షిణ్యంగా అణిచివేయడం జరిగిందన్నారు. బీసీల వాటాలో తమ సామాజిక వర్గానికి, కుటుంబ సభ్యులకు పెద్దపీట వేసి బీసీలకు పెద్ద మొండి చేయి చూపించారన్నారు. 18 మంది క్యాబినెట్ లో కుటుంబ సభ్యులే నలుగురు కీలక మంత్రిత్వ శాఖలను తీసుకున్నారు. బీసీ ప్రజల గురించి మాట్లాడిన ఆనాటి క్యాబినెట్ మంత్రి ఉద్యమకారుడు సీనియర్ బీసీ నాయకులు ఈటల రాజేందర్ ను క్యాబినెట్ నుండి గెంటివేసి అక్రమ కేసులు పెట్టి ముప్పు తిప్పలు పెట్టి హుజురాబాద్ ఎన్నికలో ఆయనను ఓడించడానికి వేయి కోట్లు ఖర్చుపెట్టిన మీ కుటుంబానికి బీసీలపై మీకున్న ప్రేమ నేతి బీరకాయలో నెయ్యి ఉన్నంత అని ఎద్దేవా చేశారు 50 శాతం ఎమ్మెల్సీలు నామినేటెడ్ పదవులు సమీప బంధువులకు కుటుంబ సభ్యులకు మిత్రులకు తాబేదారులకు పంచి పెట్టారన్నారు. బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదు. కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తులు పెట్టుకున్న ఐదు లక్షల మంది బీసీ నిరుద్యోగ యువతకు 9 సంవత్సరాల పాటు నిరాశే మిగిల్చారు. పార్లమెంటు శాసనసభల ఎన్నికలలో ఓడిపోయిన కుటుంబ సభ్యులకు అత్యున్నత స్థాయి పదవులను ఇచ్చి గౌరవించారు. పోలీసు , ఫైనాన్స్ ,నీటిపారుదల, మైనింగ్ ఐటి నగరాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, విద్యుత్తు మొదలగు కీలక శాఖలకు కుటుంబ సభ్యులే మంత్రులైనారు. రాష్ట్రంలో అన్ని రకాల వనరులను సొంతం చేసుకున్న కల్వకుంట్ల కుటుంబ సభ్యులు అధికారం కోల్పోయి ప్రస్తుతం మళ్లీ అధికారం కొరకు బీసీల అండ కావాలని బీసీల పట్ల సానుభూతి చూపిస్తూ ఒక కపట ప్రేమ చూపిస్తున్నారని ప్రొఫెసర్ కూరపాటి ఎద్దేవా చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తాను బీసీ కులాలకు సంబంధించిన వాడినని చెప్పుకున్నప్పటికీ గత పది సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వంలో బీసీ సంక్షేమం కొరకు కనీసం బీసీ మంత్రిత్వ శాఖ కూడా కేటాయించలేదని 2021లో జరపవలసిన జనాభా లెక్కల తో పాటు కుల గణన చేయాలని ప్రజలు కోరినప్పటికీ స్పందించడం లేదని ఆవేదన తెలియజేశారు. ఇప్పటికైనా రాష్ట్రం నుండి 8 మంది లోకసభ సభ్యులను ఎంపిక చేసిన తెలంగాణ ప్రజలకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో వివిధ జిల్లాలలో అభివృద్ధి ప్రాజెక్టులు నవోదయ లాంటి కేంద్రీయ పాఠశాలలు ఇచ్చి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే తెలంగాణ రాష్ట్ర శాసనసభ తీర్మానానికి కేంద్రం ఆమోదముద్ర వేయాలని కోరారు ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ

## కరెంట్ షాక్ తో చనిపోయిన బండి వెంకటమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక ఫిబ్రవరి 15 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలంలో సీతారాంపురం పంచాయతీ సుబ్బన్న పల్లి గ్రామం బండి వారి గుంపులో గత వారం రోజుల క్రితం కరెంట్ షాక్ తో చనిపోయిన బండి వెంకటమ్మ కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు చనిపోయిన బండి వెంకటమ్మ కుమారుడు రాకేష్ కి మండల కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సాయంతో పాటు బియ్యం పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు,ములకలపల్లి మండల మాజీ జడ్పిటిసి భక్తుల అంజి,కరుటూరి కృష్ణ,కోండ్రు భాస్కర్,కొప్పుల రాంబాబు,మడకం శ్రీను,బండి ధర్మరాజు,గుర్రం కృష్ణ,అంజు,పద్మశ్రీ దుబ్బ సురేష్ బాబు దస్రు జ్యోతి పి ప్రసాద్,సాగర్,సున్నం శ్రీను,సున్నం లక్ష్మి,విజయ,దుర్గమ్మ గ్రామస్తులకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు ఘన స్వాగతం పలికిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం విలేజ్ ఆహారం హెూటల్ వద్ద ఖమ్మం పర్యటనకు బయలుదేరుతున్నమాజీ ఎమ్మెల్సీ,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు ఘన స్వాగతం పలికిన మునుగోడు మాజీ ఎం ఎల్ ఏ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి. మాజీ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14నెలలు అవుతున్నా త్రిబుల్ ఆర్ రైతుల సమస్యలు పట్టించుకోలేదని ఆమె అన్నారు. ఖమ్మం బిసి రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తున్న ఆమె కాసేపు అక్కడ ఆగారు. ఆమెకు స్వాగతం పలికెందుకు పెద్ద ఎత్తున వచ్చిన బిఆరెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన బిఆరెస్ మండల అధ్యక్షులు గిర్కంటి. నిరంజన్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఢిల్లీ మాదిరెడ్డి బొడ్డు శ్రీనివాస్ రెడ్డి చిన్నం బాలరాజు ఉడుగు మల్లేష్ మెట్టు మహేశ్వర్ రెడ్డిపన్నాల ప్రతాప్ రెడ్డి పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు. పాల్గొన్నారు.

## బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

ఆర్డీవో వేణుమాధవ్ జీవివి గార్డెన్ లో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు
లప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 15) సూర్యాపేట:





బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ అని సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్ అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను సూర్యాపేట జిల్లా కేంద్రం లోని జివివి ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజి ఎంపిపి ధరావత్ వీరన్న నాయక్ కన్వీనర్గా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సంత్ సేవాలాల్ జయంతి ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడమే కాకుండా బంజారా ఉద్యోగులకు సెలవుదినంగా ప్రకటించారని తెలిపారు. బంజారాలకు సంత్ సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ కు, మేరా మాయడికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివొ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారాల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం కృషి చేశారని అన్నారు. హైదరాబాదు లో నిజాం నవాబు పాలనలో గోవులను, చెట్లను పెంచారని, పర్యావరణ పరిరక్షణ కు, పరిశుభ్రతకు సేవాలాల్ ప్రాధాన్యత ఇచ్చేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బంజారా నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఒకే జాతి, ఒకే బాట, ఒకే మాట అనే సిద్దాంతం భోధించారని, బంజారాలు ఐక్యమత్యంతో జీవించాలని, పేదలకు, కష్టాలలో ఉన్న వారికి అండగా నిలవాలని అన్నారు. బంజారాలు తమ భాషకు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పెళ్లికాని అమ్మాయిల చేత తీజ్ పండుగ జరిపిస్తారని, వారికి త్వరగా వివాహం జరగాలని కుటుంబ సభ్యులు పూజలు చేస్తారని అన్నారు. బంజారాలు విద్యావంతులు కావాలని, చెడు వ్యసానాలకు దూరంగా వుండాలని సేవాలాల్ భోధించారని, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బంజారా జాతిని ఏకంచేసి పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ వొ లు సూర్యాపేట శ్యామ్ సుందర్ రెడ్డి, పెన్ పహాడ్ లాలు, ఆత్మకూరు హరిశ్చంద్ర ప్రసాద్, చివ్వెంల కృష్ణయ్య, చిలుకూరు ఎంపిడివొ హరిసింగ్ నాయక్, కో కో కన్వీనర్ జాటోతు రాజేష్ నాయక్, ధారాసింగ్ నాయక్, మంగ్తా నాయక్, అజయ్ నాయక్, ఛత్రు నాయక్, వెంకటేష్, నాగు నాయక్, సైదా నాయక్, విమలా భాయి, స్వప్న, లింగా నాయక్, గోపి, పాండు, బాలు నాయక్, వాంకుడోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## మరోసారి కులగణన సర్వే చేపట్టడం హర్షనీయం .

**టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి**

**ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల**



కులగణనలో పాల్గొనని కుటుంబాల కోసం మరోసారి సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 16వ తేదీ నుండి 28వ తేది వరకు కులగణనకు 12 రోజులు అవకాశం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు మార్చి నెల మొదటివారంలో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడంతోపాటు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం రిజర్వేషన్ల సాధనలో గణనీయమైన ముందడుగు అని పేర్కొన్నారు. బిసి కులగణన అనంతరం బిసి డెడికేషన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా 42 శాతానికి రిజర్వేషన్లను పెంచడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. ఇప్పటివరకు కుల గణన సర్వేలో పాల్గొనని వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిసి సంఘాలు, కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలు నమోదు చేయించాలనీ, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ప్రసన్నాంజనేయ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్

ప్రజాగొంతుక (పాపన్నపేట,ఫిబ్రవరి 15,)



పాపన్నపేట గ్రామంలో జరుగుతున్న ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవాల్లో శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొన్నారు.మాఘ తదియ పురస్కరించుకొని రెండవ రోజు ఆలయంలో విశేష పూజలు జరిగాయి.అర్చకులు దిగంబర శర్మ,విశ్వనాథం శర్మ ప్రత్యేక పూజలు చేశారు.ధన్యాధివాసం,హెూమం,ఫల,పుష్ప శయ్యాధివాసం,బ్రాహ్మణ రుత్వికులు నిర్వహించారు.మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.నిర్వాహకులు కూరగాయల మార్కెట్ భవనంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# సేవలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 15:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో బంజారాల ఆరాధ్య దైవం సేవలాల్ జయంతి సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి లక్ష్మారెడ్డి శివంపేట్ మండలంలోని అల్లిపూర్ తండాలో జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం బంజారాలకు అన్ని విధాల అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారి యొక్క అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేసిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, మండల బి ఆర్ఎస్ అధ్యక్షుడు రమణ గౌడ్, శివంపేట మాజీ ఉపసర్పంచ్ రాజిపేట వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగల లక్ష్మీ నరసయ్య పిఎంజి యువసేన సభ్యులు, శివంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,యాదగౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

## ప్రజా గొంతుక ఎలిగేడు



ఎలిగేడు మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక సహకార సంఘం పాలకవర్గాన్ని పదవీకాలం పొడిగించినందున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావుకి స్థానిక శాసనసభ్యులు పెద్దపల్లి చింతకుంట విజయ రమణారావు గారికి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సహకార సంఘం నాయకులు మాట్లాడుతూ సహకార సంఘం, అభివృద్ధి,కి మరింత కృషి చేస్తామని అన్నారు.

# సివిల్ సర్వీసెస్ ఏనుగు శివ మారుతి రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ముక్కెర రాజేష్

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల



కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఏనుగు శివ మారుతి రెడ్డి,సివిల్ సర్వీసెస్ 2023 లో 132 వ ర్యాంక్ సాధించి తెలంగాణ రాష్ట్ర మరియు ఐలాపూర్ యువతకు ఆదర్శంగా నిలిచారని కోరుట్ల పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్ అన్నారు. శనివారం రోజున ఆయన జన్మదిన సందర్భంగా వారి స్వగృహం లో ఆయన తల్లిదండ్రులు అయినా ఏనుగు అంజయ్య , పుష్పలత లను కలిసి శుభాకాంక్షలు తెలిపి, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.ఏనుగు శివ మారుతి రెడ్డి ప్రస్తుతం ఒరిస్సా రాష్ట్రం నకు యూపీఎస్సీ ద్వారా కేటాయించబడి ప్రస్తుతం శిక్షణ ఎఎస్పీ గా కోరాపుట్ జిల్లాలో పనిచేస్తున్నారని తెలిపారు..

# శ్రీ బగలాముఖి శక్తిపీఠంలో విశేష పూజలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 15:



మెదక్ జిల్లా.శివంపేట్ మండల కేంద్రంలోనిశ్రీబగలాముఖీ శక్తిపీఠంలో నేడు సాయంత్రం 6-00 గంటలకు సంకష్ట చతుర్థి పర్వదిన సందర్భంగా శ్రీసంకష్ట హరగణపతి విశేషపూజా కార్యక్రమం ఉంటుంది.సోమవారం ఉదయం 8-00గంటల నుండి శ్రీబగలాముఖీ అమ్మవారిద్వితీయ వార్షికోత్సవకార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ఆదివారం సాయంత్రం అమ్మవారి పల్లకీసేవ, గ్రామంలోని మహిళలందరూ మంగళహారతులు తీసుకుని సాయంత్రం 5-30 ని.కు శక్తిపీఠానికి చేరుకోవాలని భగలాముఖి శక్తిపీఠ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ తెలియజేశారు.

# నడిగడ్డ తండాలో ఘనంగా సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 15 (ప్రజాగొంతుక)



గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలు మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలలో నేషనల్ షెడ్యూల్ ట్రైబల్ కమిషన్ మెంబర్ జాతోతూ హుస్సేన్ నాయక్,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ అని అన్నారు.సేవాలాల్ మహారాజు బంజారాల ఆరాధ్యదైవ మని హిందూ ధర్మం గొప్పతనం బంజరలాకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడన్నారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ తండా గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్వర్ స్వామి నాయక్,తిరుపతి నాయక్, సీతారాం, నాయక్,హనుమంతు నాయక్,దసరత్ నాయక్,గోపి నాయక్,మోహన్ నాయక్,లక్పతి నాయక్,దేవా నాయక్, రెడ్యా నాయక్,యూత్ అధ్యక్షుడు దినేష్ నాయక్, సచిన్, శివ,లక్ష్మణ్,సాయి,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా

చల్లా లక్ష్మి కాంత్ నియామకం ప్రజా గొంతుక న్యూస్, (ఫిబ్రవరి 15) సూర్యాపేట



జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సమాజ సేవకులు చల్లా లక్ష్మి కాంత్ నియామకం అయ్యారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘ%శీ% అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావ్ శనివారం నియామక పత్రం అందజేశారు. చల్లా లక్ష్మి కాంత్ సూర్యాపేట లోఎన్నో స్వచ్ఛంద సంస్థల్లో తనదైన శైలిలో సేవలు అందిస్తూ ఎన్నో అవార్డులు పొందారు.చల్లా లక్ష్మి కాంత్ కు జిల్లా ఆర్య వైశ్య మహా సభ కోశాది కారి గా నియామకం ఐనా సందర్భముగా పలువురు మిత్రులు, శ్రేయోభి లాషులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భముగా లక్ష్మి కాంత్ మాట్లాడుతూ నా వంతు గా ఆర్యవైశ్య మహా సభ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు.

# గంజాయి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి

యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలి : కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)



రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి బారీన పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన నార్కోటిక్ కో-ఆర్డినేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ పాల్గొని పలు అంశాలపై సూచనలు చేశారు. యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకై అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. . ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నెల వారి పేరెంట్, టీచర్ మీటింగ్‌లో డ్రగ్స్ నిర్మూలన గురించి చర్చించాలని సూచించారు. విద్యాసంస్థలలో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళు ఉన్నట్లైతే అధికారులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలైతే డి-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తమ ఏరియాలలో గల వివిధ ఫార్మా కంపెనీలపై నిఘా ఉంచాలని, ప్రతీ నెల తనిఖీలు చేయాలని ఆదేశించారు. రైతులు ఎవరైనా గంజాయి సాగు చేసిన, అంతరపంటగా వేసినా సంబంధిత రైతుల భూమిని జప్తు చేస్తారని తెలిపారు. ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పటిష్ట పర్యవేక్షణ నిరంతర తనిఖీల ద్వారా పనిచేస్తుందని చెప్పారు జిల్లాలో ఇప్పటివరకు 17 కేసులు నమోదు చేయడం జరిగిందని 99 కేజీల గంజాయి,మత్తు పదార్థాలను సీజ్ చేయడం జరిగిందని దీని విలువ 19 లక్షలు ఉంటుందన్నారు. సమాజాన్ని బాగు చేయాలంటే అన్ని శాఖల సమన్వయం చాలా అవసరమని పేర్కొన్నారుజిల్లాలో డ్రగ్ సంబంధిత సమాచారం ఉన్నట్లైతే జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు.కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు, యాంటీ డ్రగ్ డిఎస్పి పుష్పన్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, డి డబ్ల్యు ఓ, హైమావతి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాజేష్, విద్యా శాఖ నుండి హరీష్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కోరుట్ల ముస్లిం టౌన్ అధ్యక్షుడిగా మొయిజూర్ ఉర్ రెహ్మాన్ నియమితం

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




కోరుట్ల ముస్లిం టౌన్ అధ్యక్షుడిగా మొయిజూర్ ఉర్ రెహ్మాన్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా హిందూ మరియు ముస్లిం మిత్రులు ఆయనను సలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పమాలలు సమర్పించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన మొయిజూర్ ఉర్ రెహ్మాన్ సమాజానికి సేవ చేయడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను తీర్చేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తనకు ఇచ్చిన ఈ గొప్ప బాధ్యతకు అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు మతపెద్దలు, సమాజ ప్రముఖులు, హిందూ మరియు ముస్లిం సముదాయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పౌరునికి ఆధార్ నెంబర్ లాగా ప్రతి విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ కేటాయించాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:







దేశంలో ప్రవృత్తి ఆధార్ నెంబర్ ఎంత ముఖ్యమో, ఒక విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ అంతే ముఖ్యమని, జిల్లాలో ప్రతి విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆటోమేటెడ్ పర్మినెంట్ అకౌంట్ రిజిస్ట్రీ (ఏ.పి.ఏ.ఆర్ ) నెంబర్ ద్వారా విద్యార్థులకు సంబంధించిన విద్యార్హత సర్టిఫికెట్లు ఆన్ లైన్ లో భద్రపర్చడం జరుగుతుందని విద్యార్థులకు సంబంధించిన సమగ్ర రికార్డులు ఇందులో అందుబాటులో ఉంటాయని అన్నారు.మన జిల్లాలో విద్యాశాఖ పరిధిలో చిన్న పిల్లల నుంచి ఇంటర్ వరకు ప్రతి విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ చేయాలని, జిల్లాలో ఇప్పటి వరకు 54% విద్యార్థులకు ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ చేయడం జరిగిందని, మరో రెండు మూడు రోజులలో ఈ సంఖ్య 75% చేరేలా అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ కావడం వల్ల వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర ప్రమాదాలలో మన సర్టిఫికెట్లు కోల్పోయినప్పుడు ఆన్లైన్ నుంచి మనం తీసుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల చదువుల కోసం ఉపకార వేతనాల చెక్కులు అందజేత

కార్యక్రమంలో పాల్గొన్న నారాయణపురం మండల విద్యాధికారి శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




పేద విద్యార్థుల చదువుల కోసం విద్యా వికాస్ ఉపకార వేతనాలను అందజేస్తున్నట్లు భారత్ వికాస్ పరిషత్ దక్షిణ భారత సంయుక్త కార్యదర్శి పసుపులేటి నరేంద్ర కృష్ణ అన్నారు. శనివారంభారత్ వికాస్ పరిషత్ కొమరంభీమ్ శాఖ చౌటుప్పల్ ఆధ్వర్యంలో నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉపకార వేతనాలకు మంజూరైన విద్యార్థులకు సి. చందన, జీ. సోనీ,ఎం.అక్షయ,ఎస్. మహాలక్ష్మి లకు నారాయణపురం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, బీవీపీ దక్షిణ సంయుక్త కార్యదర్శి పసుపులేటి నరేంద్ర కృష్ణ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ... సమాజంలో ఉన్న నిరుపేద విద్యార్థులకు తోడుగా నిలబడుతున్న బీవీపీ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరంభీమ్ శాఖ అధ్యక్షులు చీకురి వెంకటేశం గౌడ్, సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు, సేవా కన్వీనర్ బోయిన వెంకటేష్, సభ్యులు అంతటి నరేష్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సేవలు భేష్

ఉత్తమ సేవలు అందిస్తున్న సిబ్బంది సమయ పాలన, ఉత్తమ సేవలలో గతం కంటే మెరుగు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)





కౌడిపల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు,రోగుల గదులు ,మందుల నిల్వ ఉండే గదులను పరిశీలించారు. రోగులతో సేవల గురించి ఆరా తీశారు. సేవలుబాగున్నాయా , ఏం సమస్యలు ఉన్నాయి అని అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ డాక్టర్లు, సిబ్బంది బాగా పనిచేస్తున్నారని గతంలో ఒకసారి తణికి చేసినపుడు సేవలు సరిగా ఉండేవి కావని గుర్తు చేశారు. నిరంతర సీసీ కెమెరాల పర్యవేక్షణలో జిల్లా వైద్య అధికారి, కలెక్టర్ పర్యవేక్షిస్తూన్నమన్నారు. సిబ్బంది హాజరు బాగుందన్నారు.స్వంత నూతన భవనానిన్ని మార్చి చివరి వరకు పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు నూతన భవనం త్వరలో ప్రారంభించుకుందమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మూర్తి శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్

కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా జయంతి వేడుకలు

పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్ కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బంజారాల ఆరాధ్య దైవం,ఆదర్శ మూర్తి శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా బాలచందర్ మాట్లాడుతూ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవము. అతను హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారని కొనియాడారు. ఈ సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని,కాని ఫలితం ఆశించవద్దని బంజారాలకు బోధించారని అన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ అహింస పాపమని,మత్తు,ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శ పురుసుడయ్యారని కొనియాడారు. ఆనాడు బంజార జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారని అన్నారు. బ్రిటిష్,ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యిందని తెలిపారు. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మర్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారని పేర్కొన్నారు. సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని అన్నారు. ఆ మహనీయుడి జయంతి సందర్భంగా గిరిజన జాతి ముద్దు బిడ్డలు ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ కుల సర్వే లో పాల్గొనని వాలకు మరొక అవకాశం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి)



ఈనెల 16 నుంచి 28 వరకు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేలో పాల్గొనని వాళ్లకు మరొక అవకాశంటోల్ ఫ్రీ, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసి సమర్పించడం ద్వారా పాల్గొనవచ్చుజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్శనివారం కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లాలోని ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్ తో గూగుల్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మున్సిపల్ కమిషనర్స్, ఎంపీడీవోలకు సూచనలు చేస్తూ తెలంగాణలో తొలిసారి చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ కుల సర్వే లో ఎవరైతే వివిధ కారణాలచే పాల్గొనలేదో అటువంటి వారి కోసం మరోసారి సర్వే కొరకు అవకాశం ఉంటుందని, ఈ నెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పిస్తామని , ఇందుకు గాను టోల్ ఫ్రీ, నెంబర్ 04021111111 కు ఫోన్ చేయవచ్చు అని లేదా %ఎజూఎశీ% మరియు మున్సిపల్ ఆఫీసు లో ఉన్న ప్రజాపలన సేవాకేంద్రాల ద్వారా లేదా ఆన్లైన్ ఫామ్ డౌన్లోడ్ చేసుకొని వివరాలు నింపిన తరువాత వాటిని ప్రజాపలన కేంద్రాలలో ఇచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. రేపటి నుండి ఇనెల 28 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 05.00 గంటలవరుకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాలు తెరిచి ఉంటాయని తెలిపారు. ఈ ప్రజా పాలన సేవా కేంద్రాల్లోఈ అవకాశాన్నిఇంతకు ముందు సర్వే లో పాల్గొనని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు .

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలం, గుర్రాల దండి గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ గౌరవ చీమ శ్రీనివాస్ గారు హాజరై ఘనంగా జయంతి ఉత్సవాలలో సేవాలాల్ మహారాజును కొనియాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, సేవాలాల్ ప్రముఖ సేవకుడు బంజారా నాయకుడు ధరావత్ చంద్రభాను నాయక్ సంత సేవాలాల్ మందిరంలో సేవాలాల్ బంజారా సమాజానికి అందించిన ఆర్తిని అందిపుచ్చుకొని ముందుకు సాగుతామని మాట్లాడినారు. సేవాలాల్ ఘన కీర్తిని నిరంతరం రాబోయే తరాలకు అందిస్తామని చెప్పినారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు బంజారా మహిళలు సంత సేవాలాల్ మందిరం వద్ద పెద్ద ఎత్తున పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం జిల్లా, గుత్తి మండంలోని సేవాఘడ్‌లో తేదీ 15 ఫిబ్రవరి 1739న బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ రాంజీ నాయక్ తండాలో, తండ్రి భీమా నాయక్, తల్లి ధర్మనీ మాత లకు జన్మించారు. నేటికీ 284 సంవత్సరాల సందర్భంగా దేశవ్యాప్తంగా బంజారా లు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జయంతి ఉత్సవాలు జరుపుతున్నారు. సంత్ సేవాలాల్ పుట్టి తెలివి వస్తున్న క్రమంలోనే, సమాజంలోని రుగ్మతలను పరిశీలనగా చూస్తూ, వాటి పరిష్కారం కోసం ఆలోచనలు పెంచుకున్నాడు. ఒకచోట స్థిరనివాసం లేని పరిస్థితిని నాడు బంజారా సమాజం దేశవ్యాప్తంగా ఎదుర్కొన్నది. నాటి రాజుల యుద్ధాలలో యుద్ధ సామాగ్రిని తరలించే బానిసలుగా అనుభవిస్తున్న బాధలను చూసి సంతు సేవాలాల్ చెల్లించిపోయాడు. ధూమపానం మత్తు పదార్థాల వాడకంతో తండాలు తల్లడిల్లుతున్న అవస్థను చూసి దానిని రూపుమాపాలని, అందుకు బంజారాలను అనేక విధాలుగా చైతన్యం చేసే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాడు. దీంతో దేశవ్యాప్తంగా బంజారా సమాజం బయటి సమాజమంతా కూడా సంతు సేవాలాల్ సుగుణాలను గమనించి బంజారా సమాజమంతా ఆయనను అనుసరిస్తూ ప్రతి ఏడు తమ మార్గదర్శిని మననం చేసుకుంటున్నారు. బంజారా సమాజంలో చైతన్యం కల్పించిన మహోన్నత మానవతా మూర్తికి నేడు 20086వ జయంతిని అత్యంత భక్తిశ్రద్ధలతో బంజారా సమాజం జరుపుకుంటున్నది. మహోన్నత మానవతామూర్తి సంతు సేవాలాల్ బోధనలు సమాజానికి అవసరమని సందర్భంగా పాల్గొన్న వారంతా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో గంధ మల్ల బాలయ్య జిల్లా అధ్యక్షులుతెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా.వారు పాల్గొన్నారు.



# రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధీనంలోకి మస్జిద్ సరాయే మీరాలం కమిటీ

నల్లగొండ జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ అండ్ ఆడిటర్యుబి ఎండి.మహిమూద్ నిర్వహణ బాధ్యతలు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్:(మిర్యాలగూడ) ఫిబ్రవరి:15





నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని మస్జిద్ సరాయే మీరాలం కమిటీ గడువు ముగిసిన తర్వాత రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డి) టాస్క్ ఫోర్స్ మహమ్మద్ ఆరీఫ్ అలీ ఖాన్ పర్యవేక్షణలో నల్లగొండ జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ అండ్ ఆడిటర్ ఎండి.మహిమూద్ నిర్వహణ బాధ్యతలు శనివారం చేపట్టారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆదేశాలతో అధికారులు మిర్యాలగూడకు చేరుకుని ఆగస్టు 2024లో కమిటీ పదవీ కాలం ముగిసిన అధ్యక్షుడు ఎండి. మహమూద్ ఆలీకి ఫోన్ చేసి పిలిచిన రాక పోవడంతో పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. మస్జిద్ గదులలో,దుకాణాలలో ఉన్న వారు అద్దె వక్ఫ్ ఇన్స్పెక్టర్ కు ఇవ్వాలని కోరారు. గత 32 సంవత్సరాలుగా ఒక్కరే అధ్యక్షుడిగా కొనసాగుతుండటంతో ప్రార్థనాలకు వచ్చే వారు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కలెక్టర్, సబ్ కలెక్టర్, బోర్డు చైర్మన్, సిఇఒకు ఫిర్యాదు చేయగా అధికారులు కదిలి వచ్చారు. కమిటీకి ఎన్నికల కోసం ప్రకటన జారీ చేస్తామని, పోటీ చేయాలనుకునే వారు ఏకగ్రీవంగా ఒక ప్యానెల్ సమర్పిస్తే వెంటనే ఆమోదం తెలిపే అవకాశం ఉందని రెండు, మూడు ప్యానెల్స్ వస్తే ఎన్నిక నిర్వహిస్తామని ఓఎస్డి పేర్కొన్నారు. మస్జిద్ కు వచ్చే వారి ఓటర్ జాబితా సిద్ధం చేసి ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సయ్యద్ ఇబ్రహీం, లీగల్ అడ్వైజర్ ఎండి.ఇమ్రాన్, సర్వేయర్ ఎండి.వాజిద్, ముసలియన్లున్నారు.

# తెలుగు వెలుగు ఉగాది పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం...

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:**




శ్రీ విశ్వ వసు నామ సంవత్సరం తెలుగు ఉగాది మార్చి 30 2025 శుభ సందర్భాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసిన వారు ఉగాది పూర్ణకుంభ పురస్కారం ఉగాది మహానంది పురస్కారం ఉగాది బుద్ధ పూర్ణిమ పురస్కారం ఉగాది నాట్య మయూరి పురస్కారం ఉగాది నటరాజన పురస్కారం పురస్కారాల దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక తమిళనాడు ఒరిస్సా మహారాష్ట్ర మరియు పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మండలి లక్ష్మణ బాబు ఆంధ్రప్రదేశ్ కార్యనిర్వాహన కమిటీ చైర్మన్ లాభాల దుర్గాప్రసాద్ కన్వీనర్ పండా దుర్గాప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈవెంట్ ఆర్గనైజర్లు. ఈవెంట్ మేనేజర్లు డాన్స్ మాస్టర్లు యాంకర్లు,సాహిత్యం, రచన. కవులు,కళాకారులు. సంగీతం. నృత్యం, భరతనాట్యం, కూచిపూడి,కోలాటం. చిత్రలేఖనం శిల్పకళా నాటకం. జానపదం, మిమిక్రీ అవధానం. విద్య. వైద్య .ఇంద్రజాలం. ముఖాభినయం .హరికథ . ఒగ్గు కథ.బుర్రకథ. రంగస్థలం కళాకారులు. వాస్తు. జ్యోతిష్యం. భక్తి .పురోహితం. యోగ .క్రీడాలు. సామాజిక సేవా .షార్ట్ ఫిలిం. పర్యావరణ పరిరక్షణ. సైన్స్ అండ్ టెక్నాలజీ. డోలక్. హార్మోనియం. భజన కళా .వ్యవసాయం. కరాటే. మ్యాజిక్ .టీవీ నాటక కళాకారులు. యువజన. మహిళా సంఘాలు. ఉపాధ్యాయ. ఉద్యోగ. విద్యార్థులు .గ్రామీణాభివృద్ధి. వివిధ రంగాలలో కృషి చేస్తున్న ప్రతిభావంతులైన వారుఈ పురస్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని వారు తెలిపారుదరఖాస్తు చేసుకునే చివరి తేదీ 20 మార్చి 2025 ప్రధానోత్సవ కార్యక్రమం 13 ఏప్రిల్ 2025 హైదరాబాద్ విశాఖపట్నంలో 20 ఏప్రిల్ 2025 జరుగును పూర్తి వివరాలకై ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు ఉమ్మడి కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షుడు రవీంద్ర చారి 99894642619494400158,9100174351 ఈ నెంబర్లు సంప్రదించాలని తెలిపారు.

# శుభకార్యాలన్ని పర్యావరణ పరిరక్షణ వేదికలు కావాలి

**ప్రపంచ పర్యావరణ సంస్థ పిలుపు**

**ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిది)**




హైదరాబాద్ నగరంలో జరిగిన వివిధ వివాహ వేడుకలకు ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర నేతృత్వంలో సంస్థ బృందం పాల్గొని గత పది సంవత్సరాలుగా ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు వివాహ వేడుకలలో రిటైర్మెంట్ ఫంక్షన్ వేడుకలలో సంవత్సరికం పెద్దకర్మలప్పుడు వారికి గుర్తుగా చరిత్రలో గుర్తుండిపోయే విధంగా ప్రకృతిలో వారు మనందరికీ సజీవ సాక్షంగా మనతోనే మనలోనే కలిసి జీవిస్తున్నట్లుగా భావిస్తూ భావితరాలకు వారు స్ఫూర్తి ప్రదాతలుగా చాటి చెబుతూ మొక్కలు బహుకరిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించవలసిందిగా సమస్త మానవాళికి పిలుపునివ్వడం జరుగుతుంది.ఇప్పటివరకు ఏ కార్యక్రమం జరిగినా ప్రతి కార్యక్రమంలో ఎవరు ఏమనుకున్నా అధైర్య పడకుండగా కృంగిపోకుండగా ప్రపంచ పర్యావరణ సంస్థ సమస్త మానవాళి కోసం రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్య భూతం మీద యుద్ధం ప్రకటిస్తూ మొక్కలు నాటుదాం కాలుష్యాన్ని తగ్గిద్దాం. మొక్కలు కానుకలుగా యుద్ధం చరిత్రలో మొక్క రూపంలో జీవించే స్థానాన్ని కల్పితం అన్న నినాదాన్ని సంరక్షిస్తూ పని చేస్తుంది.ఈ కార్యక్రమానికి పూర్తిగా ఇన్చార్జిగా వ్యవహరిస్తూ ప్రపంచ పర్యావరణ సమస్య కార్యవర్గ సభ్యులు టాక్స్ స్పెల్లింగ్ ఇండియా కంపెనీ సీఈఓ శ్రీనివాస్ చెల్లూరి గారు కార్యక్రమానికి కావాల్సిన జూటు బ్యాగులు మొక్కలను ఎప్పటికప్పుడు అందిస్తూ పర్యావరణ పరిరక్షణ మహా ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ చేస్తున్న ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని మనమందరం ముందుకు తీసుకు వెళ్దాం వేడుకలు అన్ని పర్యావరణ పరిరక్షణ కోసం పర్యావరణాన్ని పరిరక్షించే వేడుకలుగా జరుపుకుందాం అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారని ప్రజా గాయని కామ్రేడ్ విమలక్క గారు ప్రపంచ పర్యావరణ స్కూల్స్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ ఏ జోష్ణ రావు , %ఎచీ+టా%వ్యవస్థాపక అధ్యక్షురాలు సౌగారవేగం, నూతన వధూవరులకు ఈ సందర్భంగా పర్యావరణం గురించి తెలియజేస్తూ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వి పై న్యూస్ ఛానల్ చైర్మన్ వెంకట్ కడకంచి మేనకోడలు గారి వివాహ వేడుకలలో ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో వధూవరులకు మొక్కను బహుకరించి వారికి పర్యావరణ పరిరక్షణ జూటు బ్యాగును బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నూతన వధూవరులు ఆనందంతో పర్యావరణ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రపంచ పర్యావరణ సంస్థ బృందం విశ్వ గురువు భారతీయ పురాతన యుద్ధ కళల గురువు గ్రాండ్ మాస్టర్ గల్లా ప్రకాష్ గారు సీనియర్ జర్నలిస్ట్ బిఎస్సార్ . (బి శ్రీనివాస్ గౌడ్ ) పర్యావరణ ఉద్యమకాడు డబ్ల్యు కార్యవర్గ సభ్యులు దయానందరావు.కళ రాజ్ మీడియా ఎంటర్టైన్మెంట్ ఎండి శ్రీనివాస్ గంగాధరని శంకర్, ఉపేందర్ యాదవ్ప్రపంచ పర్యావరణ సంస్థ వాలంటీర్లు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

# బంజార,గోర్ ధర్మానికి ఆదర్శప్రాయుడు సేవాలాల్ మహారాజ్

కుల్కచర్ల మండలం గోరిగడ్డ తండాలో ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు.

నీతి నిజాయితీ,నమ్మకానికి మారుపేరు గిరిజనులు గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్

గిరిజనుల మధ్య రాజకీయ విభేదాలు సృష్టించరాదు గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి


కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం పరిధిలోని గొరిగడ్డ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు.ముఖ్యఅతిథిగా వికారాబాద్ జిల్లా గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.అనంతరం సేవాలాల్ జయంతి సందర్భంగా రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలోని చేర్చాలని అన్నారు.నేటి తరానికి సేవలాల్ జీవిత చరిత్ర ఆదర్శమన్నారు కాబట్టి ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంలోకి చేర్చాలని ఆయన అన్నారు. గిరిజన సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. అజ్ఞానంలో ఉన్న తోటి గిరిజనుల విజ్ఞానం వైపు నడిపించిన వ్యక్తి తండాలను శిర నివాసం ఏర్పాటు చేసుకోవాలని చెప్పిన వ్యక్తి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి మధ్యపానాన్ని సేవించకూడదు జంతువులు బలిని చేయకూడదు అని గిరిజనులను సూచించిన వ్యక్తి శ్రీ సంత్ సేవలాల్ మహారాజు అని అన్నారు.శ్రీ సంత సేవలాల్ మహారాజ్ కేవలం బంజారాల సమాజానికి కాకుండా మొత్తం గోర్ ధర్మానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.అహింస ప్రతి అధికగా తీసుకొని హింసను పాపమని మత్తు పదార్థాలు మరియు ధూమపానం శాపమని హెచ్చరించారు.కులమత వర్ణ విభజనులను నిర్మూలించి సమాజంలో సమానత్వానికి కృషి చేశారు.బంజారాల పరువు ప్రతిష్టను పునరుస్పించారు.కాబట్టి శ్రీ సంత సేవలల్ మహారాజ్ బోధనలు మరియు సిద్ధాంతాలు నేటి సమాజానికి మార్గదర్శకమని తెలియజేశారు.అలాగే సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం బంజారాలకే కాదు యావత్ భారతదేశానికి ఆరాధ్య దైవం ధర్మానికే ఆయన చాటి చెప్పారు. ఈ ఉత్సవం గిరిజనుల ఆత్మగౌరాన్ని పెంపొందించి సమాజంలో ప్రతి వర్గానికి సేవాలాల్ మహారాజు యొక్క ఆధ్యాత్మిక సామాజిక విశిష్టతను చాటి చెప్పేందుకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గోర్ శిక్వాడి అంబర్ సింగ్ నాయక్,ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్,సంతోష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బలరాం నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్,తులసిరామ్ నాయక్, మాజీ సర్పంచ్ బాబు నాయక్, బాలాజీ, నాయకులు అంగూర్, కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంచందర్, లాలూ నాయక్, తండావాసులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు... అదనపు కలెక్టర్ డి.వేణు

గంజాయి తో పాటు గుడుంబా నివారణకు చర్యలు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:







జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేయాలని, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మానిపించాలని అన్నారు.విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు.అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పన, బర్డ్ ఫ్లూ బ్రదర్ అంశాలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించే పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసీపీ ఏం. రమేష్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా ఆప్కారి శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# కొండాపూర్ లో అక్రమ నిర్మాణాలు సీజ్ చేసిన అధికారులు

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 15 (ప్రజాగొంతుక):

అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అంతస్తులపై అంతస్తుల నిర్మాణాలు చేసిన పలు భవనాలను శనివారం శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ నగర్ లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ జీషన్ ఇబ్బందితో కలిసి నాలుగు భవనాలను సీజ్ చేశారు. కాలనీలో మొత్తం 36 భవనాలను గుర్తించినట్లు, ఇప్పటికే నోటీసులు సైతం అందజేసినట్లు అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని సందర్భంగా హెచ్చరించారు.



# నడిగడ్డ తండాలో ఘనంగా సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 15 (ప్రజాగొంతుక) :

శేరిలింగంపల్లి నియోజకవర్గ మియపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారా సోదరులను కలవడమంటే కాంగ్రెస్ కుటుంబ సభ్యులను కలుసుకున్నంత ఆనందంగా ఉందని,1976లో ఇందిరమ్మ నాయకత్వంలో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చారు.రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లో బంజారాలు కీలక పాత్ర పోషిస్తున్నారని, దామాషా ప్రకారం నిధులు కేటాయించిన ఘనత సోనియాగాంధీ గారిదే అని.దొరల రాజ్యం పోవాలి.. పేదల రాజ్యం రావాలని మీరు నినదించారు.మీ ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని,అన్ని తండాల్లో పాఠశాలలు నిర్మించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది.చదువులను తండాకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్ గౌడ్,మనెపల్లి సాంబశివరావు,తిరుపతి,యాలమంచి ఉదయ్ కిరణ,రవి కుమార్, ప్రభాకర,రెహమాన్,గోపాల్ నాయక్,బాలు నాయక్,శివ,రవి,తండా ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైత్రి సివిల్ కన్స్ట్రక్షన్ లిజనింగ్ వర్క్స్ ఆఫీసును ప్రారంభించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

ప్రజా గొంతుక కూకట్ పల్లికూకట్ పల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ లో దాసరి రాహుల్ ప్రదీప్ బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మైత్రి కన్స్ట్రక్షన్స్ లిజనింగ్ వర్క్స్ ఆఫీస్ ను శేర్లింగంపల్లి ఎమ్మెల్యే,పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ శనివారం స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. వారిరువురిని మైత్రి కన్స్ట్రక్షన్ యాజమాన్యం శాలువాలతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటితరం యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం శక్తితో ఎదిగి పదిమందికి ఉపాధి ల్పించాలని, కన్స్ట్రక్షన్స్ లిజనింగ్ వర్క్స్ ద్వారా నలుగురికి ఉపాధి కలిపిస్తూ సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో కన్స్ట్రక్షన్స్ , లోన్లు ఇప్పించి మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.... ఎల్లమ్మబండ ప్రాంతాన్ని ఎంచుకొని ఇలాంటి ఆఫీసు ఓపెన్ చేయడం సంతోషకరమని, ఆఫీస్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషి తెల్ల హరికృష్ణ ఆల్విన్ కాలనీ డివిజన్ కి సంబంధించిన వివిధ రాజకీయ నాయకులు, కాలనీ అసోసియేషన్ నాయకులు, బస్తీ వాసులు, మహిళా నాయకురాలు, మిత్రులు శ్రేయోభిలాషులు జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# సేవాలాల్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఫిబ్రవరి 15 : మెదక్ జిల్లా.శివంపేట్ మండలంలోని కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, నర్సాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ అవుల రాజిరెడ్డి మరియు శివంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా నర్సాపూర్ నియోజకవర్గంలో జరిగిన సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో పాల్గొని వారిని ఉద్దేశించి మాట్లాడుతూ, బంజారాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని వారి యొక్క అభివృద్ధికి కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# ఇసుక రీచ్ లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసినమైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :జిల్లాలో అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ అన్నారు.శనివారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్వాగతించారు. అనంతరం ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి, జిల్లెలపల్లి గ్రామాలలో ఉన్న ఇసుక రీచ్ లను టి.జి.ఎం.డి.సి వైస్ చైర్మన్ బి.ఆర్.వి సుశీల్ కుమార్ లతో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణా నివారణకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి రావాలని, నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణా జరిగే వాహనాల ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేసి అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఇసుక రీచ్ వద్ద 400 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మించాలని అధికారులకు సూచించారు. ఇసుక రీచ్ ల వద్ద డిస్పాచ్ సెంటర్ లను పెంచాలని అన్నారు. ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఒకే ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలని , ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం జిల్లెలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేసి, పిల్లలతో ముచ్చటించి వారికి పాఠ్యాంశాలను బోధించారు. ఈ తనీఖీలలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ శ్రీనివాస్, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








# సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 15 (ప్రజాగొంతుక) : పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ కాలనీ కి చెందిన సమినా బేగం గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సహనిధికి దరఖాస్తు చేరుకున్నారు. మంజూరైన నగదు రూ.2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల చెక్కును బాధిత కుటుంబ సభ్యునికి శనివారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ఆయన చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ చెక్కు, ఎల్ఓసి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,ఎండి . ఇబ్రహీం, పురెందర్ రెడ్డి, శ్రీమన్నారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# సేవాలాల్ జయంతి ఘనంగా నిర్వహించినందుకుధన్యవాదాలు



మన సాక్షి గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో కడ్తాల్ మండలంలో గిరిజన ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఎంతో వైభవంగా నిర్వహించిన బంజారా ముద్దుబిడ్డలు, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు,ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులకు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.బంజారా లిపికి రాజ్యాంగ గుర్తింపు కోసం డిమాండ్,భారత రాజ్యాంగంలో బంజారా లిపిని చేర్చాలని ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తండాలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి అభివృద్ధికి దోహదం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.గిరిజనుల హక్కుల కోసం నిరంతరం పోరాటం,ఇకపై గిరిజనుల హక్కులకు ఎవరైనా భంగం కలిగించే ప్రయత్నం చేస్తే, తన ప్రాణాన్ని అడ్డుపెట్టి పోరాడతానని దశరథ్ నాయక్ స్పష్టం చేశారు.గిరిజనులు ఎవరూ ఇకపై ఎవరి చేతికింద పని చేయాల్సిన అవసరం లేదని, తమ హక్కుల కోసం నిలబడి పోరాడాలని సూచించారు. సేవాలాల్ జయంతి సందర్భంగా గిరిజనుల ఐక్యతను చాటిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు,రాష్ట్ర, జిల్లా, మండల గిరిజన నాయకులుమాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులులంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు, గిరిజన సంఘ నాయకులుసేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజనుల ఐక్యత మరింత బలోపేతం కావాలని ఆకాంక్షిస్తూ, హక్కుల కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు.





# భక్తిశ్రద్ధలతో సేవాలాల్ జయంతి ఉత్సవాలు"

టేకులపల్లి/భద్రాద్రి/ప్రజా గొంతుక న్యూస్:

టేకులపల్లి మండలం కేంద్రంలో కొత్తతాండలో ఏర్పాటుచేసిన భోగ బండారు కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో శ్రీశ్రీశ్రీ సంత సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన యువజన నాయకులు సాయి కుమార్ మాట్లాడుతు బంజారా ఆర్ద్య దైవం అయిన మహారాజ్ జయంతి నీ ప్రతి తాండలో జరుపుకోవాలనీ అయన కోరరు ఈ కార్యక్రంలో సెవలాల్ సేన జిల్లా అద్యక్షులు శివ నాయక్ పాపా నాయక్ కృష్ణ నాయక్ సుక్య నాయక్ హీరామల్ నాయక్ శంకర్ నాయక్ రాములు నాయక్ చందర్ నాయక్ సోమల నాయక్ నరేష్ నాయక్ వినోద్ నాయక్ మరియూ తధితరులు పాల్గొన్నారు

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక పూజలు



శేరిలింగంపల్లి ప్రతినిది, ఫిబ్రవరి 15 (ప్రజాగొంతుక) : హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్ శ్రీశ్రీశ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో చతుర్దశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.